
# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 25, జులై 2023 16 పేజీలు


## ఘనంగా రాష్ట్ర మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



వివరాలు లోపలి పేజీల్లో

# రేషన్ బియ్యం పంపిణీలో జాప్యం

- బియ్యం పంపిణీ జాప్యంతో నిరుపేదల్లో ఆందోళన
- రైస్ మిల్లర్లు సిఎంఆర్ ఇవ్వడంలో జాప్యంమే కారణమా..?
- 20 రోజులు గడుస్తున్నా పూర్తి స్థాయిలో బియ్యం రేషన్ షాపులకు ఇంకా ఎందుకు చేరలేదు..?
- రేషన్ బియ్యానికై ఎదురు చూస్తున్న రేషన్ కార్డుదారులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : నిరుపేదల ఆకలి తీర్చే రేషన్ బియ్యం పంపిణీని పౌరసరఫరా అధికారులు ప్రాధాన్యత అంశంగా ఎందుకు పరిగణించడం లేదు. దీంతో నిరుపేదలు బియ్యానికై ఎదురు చూస్తున్నారు. జగిత్యాల జిల్లాలో 18 మండలాలు ఉండగా మరో 2 మండలాలు కొత్తగా ఏర్పడినాయి. జిల్లాలో ప్రతినెల మొదటి వారంలోనే రేషన్ దుకాణాలకు బియ్యం కేటాయింపులు, రవాణా చేయాల్సి ఉన్నా 20 రోజులు గడిచిపోతున్నా నేటికి పూర్తిస్థాయిలో రేషన్ దుకాణాలకు బియ్యం రవాణా ఎందుకు పూర్తి కాలేదో అర్థం కావడం లేదు. నిరుపేదలకు రేషన్ బియ్యం పంపిణీని ప్రభుత్వం, పౌరసరఫరా అధికారులు ప్రాధాన్యత అంశంగా ఎందుకు భావించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. నేటికి జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు రాయికల్, కోరుట్ల, మెట్‌పల్లి తదితర ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో రేషన్ దుకాణాలకు బియ్యం రవాణా చేయకపోవడంతో బియ్యం పంపిణీ చేయలేని పరిస్థితి నెలకొంది.



2 లో..



2 లో..

# స్కూల్ చాలా బాగుంది

## రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు సోమేశ్ కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: పట్టణంలోని గీతనగర్ ప్రభుత్వ పాఠశాల చాలా బాగుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు సోమేష్ కుమార్ కితాబునిచ్చారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని గీతనగర్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల పూర్వ స్థితి,మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో మారిన పాఠశాలలో మౌళిక వసతులు, పెరిగిన విద్యార్థుల సంఖ్యను సోమేష్ కుమార్‌కు తెలిపారు. పాఠశాల ప్లే గ్రౌండ్, డైనింగ్ హాల్,క్లాస్ రూంలు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. అభ్యసన సామర్థ్యాలు పరిశీలించారు. ఇంకా ఏమైన సదుపాయలు కావాల అంటూ ప్రశ్నించారు. అన్ని సదుపాయలు ఉన్నాయని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భనలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పి అఖిల్ మహాజన్ జిల్లా విద్యాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను మూడు రోజుల్లోగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



2లో...

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

- యూనిట్లు త్వరగా గ్రౌండింగ్ చేయాలి - జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను దళితబంధు, ఎస్సీ, బీసీ, మైనార్టీ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల యూనిట్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలని అన్నారు.



2వ పేజీలో...

# రేషన్ బియ్యం పంపిణీలో జాప్యం

మొదటి పేజీ తురువాయి..

బియ్యం పంపిణీలో జాప్యంతో వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. రేషన్ బియ్యం పంపిణీ జాప్యానికి రైస్ మిల్లర్లు సిఎంఆర్ కింద బియ్యం ఇవ్వడంలో జాప్యమే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. రైస్ మిల్లర్లు సిఎంఆర్ ఇవ్వకపోవడంతో బియ్యం పంపిణీలో జాప్యం అవుతుందా, బియ్యం రవాణా చేయడంలో జాప్యమవుతుందో పౌరసరఫరా అదికారులు సమాధానం చెప్పాలన్నారు. బియ్యం రవాణాలో జాప్యంతో సకాలంలో బియ్యం పంపిణీ కాకపోవడంతో నిరుపేదలు పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొంది. సకాలంలో బియ్యం పంపిణీ చేయకపోవడంతో నిరుపేదలకు రాజ్యాంగంలో పేర్కొన్న ఆహార భద్రత హక్కు ప్రశ్నార్థకంగా మారుతోంది. బియ్యం రవాణాలో ఎలక్ట్రానిక్ వేవ్ బ్రిడ్జి తూకం వేయడంలో గన్ని సంచి పరిగణలోకి తీసుకోకపోవడంతో ఈ మేరకు 650 గ్రాముల బియ్యం డీలర్లు నష్టపోతున్నారు. బియ్యం తూకంలో గన్ని సంచిని పరిగణలోకి తీసుకోవాలని పలువురు డీలర్లు పేర్కొంటున్నారు. పౌరసరఫరా అధికారులు బియ్యం పంపిణీని ప్రాధాన్యత అంశంగా భావించి, బియ్యం రవాణా పూర్తి స్థాయిలో చేపట్టి, సకాలంలో రేషన్ బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

**మొదటి వారంలో బియ్యం పంపిణీ చేయాలి**

**ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి**



నిరుపేదల ఆకలి తీర్చే రేషన్ బియ్యం పంపిణీ పౌరసరఫరా అధికారులు ప్రాధాన్యత అంశంగా ఎందుకు పరిగణించడం లేదని ప్రతినెల మొదటి వారంలో బియ్యం పంపిణీ చేసి బీద ప్రజలను ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

మొదటి పేజీ తురువాయి..







రెండవ విడత గొర్రెల యూనిట్లను గ్రౌండింగ్ చేసి, అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా లక్ష రూపాయల యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని అన్నారు. ఇటీవల మైనార్టీలకు ముఖ్యమంత్రి ప్రకటించిన లక్ష రూపాయల యూనిట్లకు ప్రభుత్వం త్వరలో విధి విధానాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దళితబంధు కింద నియోజకవర్గానికి 1100 చొప్పున లబ్దిదారుల ఎంపిక ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిక చేయాలని సూచించారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ, మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్య కార్యక్రమాలు, నీటి నిల్వలు లేకుండా సరిచేయాలని అన్నారు. ఫాగింగ్ రసాయనాల పిచికారి నిరంతరం కొనసాగించాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, భోజనానికి ముందు చేతులు శుభ్రపరుచునే పద్ధతిని ఆయా విద్యాసంస్థల అధికారులు, యాజమాన్యం వివరించాలని అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులను కేటాయించిన లక్ష్యాలలో మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని, మొక్కలు నాటడానికి సరైన సమయమని అన్నారు. ఇంటింటి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు పంపిణీ చేసిన మొక్కల వివరాలను హరితహారం పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. పంచాయతీ భవనాల నిర్మాణాలు, సబ్‌సెంటర్ భవన నిర్మాణాలను ఆయా ఏజెన్సీలు త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపడుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, దివాకర్, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను మూడు రోజుల్లోగా పరిష్కరించాలి

మొదటి పేజీ తురువాయి..

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను అధికారులు మూడు రోజుల్లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణికార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్, అదనపు కలెక్టర్లు సిహెచ్. ప్రియాంక, శ్యాంప్రసాద్ లాల్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజలు ఇచ్చిన అర్జిలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను మూడు రోజుల్లోగా పరిష్కరించాలని, ఒకసారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తు దారులు మరోసారి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌కార్యాలయంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, టీ కప్, మిగిలిన ప్లాస్టిక్ సంబంధిత వస్తువులను అఈధికారులు వాడరాదని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాలు నమోదైన ప్రాంతాల్లో మండల ప్రత్యేక అధికారులు పర్యటించి, డ్రైనేజీ ప్రవాహాలలో ఆటంకం కలగకుండా ఎప్పటికప్పుడు సర్కారు తుమ్మ మొక్కలు, పిచ్చి మొక్కలు, చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగించే విధంగా చర్యలు తీసుకొని పర్యవేక్షించచాలని సూచించారు. జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో హరితహారం లక్ష్యాలపై అధికారులు శ్రద్ధ వహించాలని, వచ్చే వారం హరితహారంపై రివ్యూ ఉంటుందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు తదితరులున్నారు.

# కరెంట్ షాక్‌తో ఎద్దు మృతి

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామంలో కరెంట్ షాక్‌తో ఎద్దు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే పాతర్లపల్లి గ్రామానికి చెందిన చల్లూరి రాములు అనే రైతుకు చెందిన ఎద్దు మేతకని వెళ్ళి ట్రాన్స్‌ఫార్మర్ ఎర్తలైన్ తగలడంతో కరెంట్ షాక్ వచ్చి అతని రెండు ఎడ్లలో ఒక ఎద్దు చనిపోవడంతో అతడు కన్నీరుమున్నిరుగా విలపించాడు. తనకు వ్యవసాయంలో తోడుగా ఉన్న ఆ మూగజీవి విగతజీవిగా పడి ఉండడాన్ని చూసి తట్టుకోలేక పోయాడు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఈ రైతు కుటుంబాన్ని అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.



# స్కూల్ చాలా బాగుంది

మొదటి పేజీ తురువాయి..





**అపెరల్ పార్క్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు సోమేష్ కుమార్...** సిరిసిల్ల అపెరల్ పార్క్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు సోమేష్ కుమార్ సోమవారం సాయంత్రం సందర్శించారు. అనంతరం పార్క్‌లోని గోకుల్ దాస్ ఇండ్రస్టీని పరిశీలించారు. ఇండ్రస్టీ నిర్వహకులు అందులో పని చేస్తున్న మహిళ కార్మికులతో మాట్లాడారు. ఇండ్రస్టీతో స్థానికంగా ఉపాధి లబిస్తుందని తద్వారా తమ కుటుంబాలకు అండగా ఉండగలుగుతున్నారని మహిళలు సోమేష్ కుమార్‌కు తెలిపారు. పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించేందుకు ప్లగ్ అండ్‌ప్లే విధానంలో అన్ని మౌళిక సదుపాయాలతో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అఖిల్ మహాజన్, ప్రాంతీయ ఉప సంచాలకులు అశోక్ ఉన్నారు.

# నిర్లక్ష్యానికి గురవుతున్న ఎమ్మెల్యే దత్తత గ్రామం జనగామ

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎమ్మెల్యే దత్తత గ్రామం జనగామ పూర్తి నిర్లక్ష్యానికి గురవుతుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. దీంతో గ్రామంలో సమస్యలు విలయతాండం చేస్తున్నాయని ఆయన అన్నారు. రామగుండం కార్పొరేషన్ 9వ డివిజన్ జనగామ గ్రామాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ముందుగా గ్రామంలోని పురాతన దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సందర్శించిన ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు సందర్భాల్లో ఎమ్మెల్యే ఈ గ్రామ అభివృద్ధి కోసం 2 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి మోసం చేశాడని అన్నారు. ఆలయంలోని పురాతన దేవాలయంలో అనేక సమస్యలున్నాయని, దీంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా గ్రామంలోని పొలాలకు వెళ్లే మార్గం వర్షాలు ప్రతీ యేడు బురదగా మారుతుందని, కూలిపోయిన కల్వర్టును ఇంకా నిర్మించకపోవడంతోరైతులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా జనగామపై దృష్టి సారించాలని అన్నారు. ఆయన వెంట నాయకులు శివ, చెలుకల శ్రీనివాస్, మాధవ రావు, రంగా రావు, సుంకరి ఎల్లయ్య, పులి వెంకటేశ్వర్లు, కోటగిరి రవి గౌడ్, ఇజ్జగిరి సతీష్ తదితరులున్నారు.



# మల్లాపూర్‌లో హై లెవల్ వంతెనె నిర్మాణంలో జాప్యం

**-మోడల్ స్కూల్ రోడ్డుపై వర్షపు వరద నీరు**

**-ఇబ్బందులు పడుతున్న పాఠశాల విద్యార్థులు, ప్రజలు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :





ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు, కురిసిన వర్షాలకు ప్రవాహిస్తున్న వర్షపు వరద నీరుతో మల్లాపూర్ మండ కేంద్రలోని మోడల్ స్కూల్ పాఠశాల సమీపంలోని రోడ్డు అస్థవ్యస్థంగా మారింది. అస్థవ్యస్థంగా మారిన రోడ్డుపై వాహనాలను ప్రయాణించాలన్న, పాఠశాల విద్యార్థులకు పాఠశాలకు రావాలన్న చాలా ఇబ్బందిగా మారింది. కాగా ఇట్టి భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించిన నేపథ్యంలో మోడల్ స్కూల్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందైతే ప్రస్తుతం కలగలేదు కాని వాహనదారులకు, వ్యవసాయానికి వెళ్ళే రైతులకు మాత్రం చాలా ఇబ్బంది మారింది. ఇలా ప్రతి యేటా కురిసే భారి వర్షాలకు రోడ్డు మొత్తం వర్షపు వరద నీటితో ప్రవాహించడంతో చాలా రోడ్డు తెగిపోవడం సంబంధిత నాయకులు పరిశీలించి ఆధికారులకు సమాచారం అందించడం తర్వాత మర్మత్తులు నిర్వహించడం తప్ప శాశ్వత పరిష్కారం కోసం మాత్రం ఆలోచించడం లేదు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షానికి వర్షపు నీరుతో మోడల్‌స్కూల్ సమీపంలో రోడ్డు తెగిపోయిన విషయాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు విన్నవించగా ఎమ్మెల్యే తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్ స్వయంగా వచ్చి టిఆర్ఎస్ నాయకులతో తెగిన రోడ్డును పరిశీలించి శాశ్వత పరిష్కారం కోసం హై లెవల్ వంతెన నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చారు. హామీ హామీగా ఉందే తప్ప ఇప్పటికి హై లెవల్ వంతెన ఊసే లేదని ప్రజలు, రైతులు గుసగు లాడుతున్నారు. వర్షాకాలం ప్రారంభంలోనే ఈ విధంగా రోడ్డు అద్వానంగా మారితే రాబోయే నెలల్లో కురిసే భారీ వర్షాలకు రోడ్డు ఇంకా ఎంత అధ్వానంగా మారుతుందో అని రైతులు, విద్యార్థులు, వాహనదారులు అందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు భారీ వర్షానికి అధ్వానంగా మారిన మోడల్ స్కూల్ రోడ్డును స్వయంగా పరిశీలించి హై లెవల్ వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులు, వాహనదారులు , పాఠశాల ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

పాలకుర్తి, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఇంజపురి నవీన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, క్రియాశీల కార్యకర్తలు కెటిఆర్ పుట్టిన రోజు వేడుకలను బసంతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోనిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కెటిఆర్ ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదువులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. మంత్రి కెటిఆర్ ఐటి రంగంలో అభివృద్ధి సాధిసూ తెలంగాణను ఆ రంగంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతున్నారని అన్నారు. మంత్రి కెటిఆర్ దిశా నిర్దేశంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముందుకు సాగుతూ ఈ ప్రాంతం అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి ఎర్రం స్వామి, సర్పంచ్‌లు మల్లెత్తుల శ్రీనివాస్, దుర్గం జగన్, కట్టెకోల వేణుగోపాల్ రావు, పొన్నం శారద సాగర్‌తోపాటు సీనియర్ నాయకులు ముల్కాల కొంరయ్య, కొప్పు రాజేశం, ఎండి.హుస్సేన్, అల్లం రాజయ్య, గుల్ల శ్యాం, సాగర్ రావు, పొన్నం సత్తయ్య, బండి శ్రీనివాస్, మంత్రి రామచందర్, మదన్ మోహన్ రావు తదితరులున్నారు.

### కేశోరాంలో కెటిఆర్ జన్మదిన వేడుకలు...

కేశోరాం సిమెంట్ కర్మాగారంలో గుర్తింపు సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి నేతృత్వంలో మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ ఆశావాహులు గుర్తింపు సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, జడ్పిటిసి సంధ్య కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం వక్తలు అందరూ మంత్రి కెటిఆర్ రాష్ట్రానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఆయన చేస్తున్న సేవలకు గాను తెలంగాణ వైపు దేశం చూస్తుందని, ప్రధానంగా ఐటి రంగంలో అనేక మార్పులు తీసుకు వచ్చి, ఎన్నో పరిశ్రమలు తెచ్చారని బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు పోతుల ప్రసాద్, నారాయణ, పుప్పాల రమేష్, ఈద దశరథం, కొంరయ్య, తప్పట్ల మోహన్ తదితరులున్నారు.

## ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఐటీ,పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా సోమవారం జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు,నాయకులు,తదితరులు ఉన్నారు.

## కోరుట్ల నియోజకవర్గం నుండి భారీగా జనాలను తరలింపు

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాహశీల్ చౌరస్తాలో సోమవారం బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జగిత్యాలలోని టిఆర్‌నగర్‌లో నిర్మించిన 4500 డబుల్‌బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌రావు ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గం నుండి పలు వాహనాలలో సుమారు 800 మంది పైగానే ప్రజలు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు జన్మదిన వేడుకల్ని సోమవారం ఎలిగేడు అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లను పంపిణీ చేసి శివాలయం వద్ద మొక్కల్ని నాటి దేవాలయములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేటీఆర్ ఇంకా ఎన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకొని ఉన్నత పదవులు అలంకరించాలని మొక్కులిని చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజునర్సయ్య,సర్పంచులు మాడ కొండల్ రెడ్డి,ఐలయ్యయాదవ్,చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,నాయకులు విజయ్,పోచయ్య,లక్ష్మణ్,మహేందర్,బాసంపల్లి వినోద్,బూర్ల సత్యంలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## గీత కార్మికునికి తీవ్ర గాయాలు

కమాన్‌పూర్-ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు గుర్రం నారాయణ(48) ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు.వృత్తి రిత్యా శాలపల్లి సమీపంలోని కళ్ళు మండువ దగ్గర గల తాటిచెట్టు ఎక్కి కిందకు దిగే ప్రయత్నంలో కాలు జారి కింద పడడంతో తీవ్రగాయా లయ్యాయి. రక్తస్రావం కూడ ఎక్కువ ఉండడంతో స్థానికుల సమాచారం మేరకు 108 కి సమాచారం అందించి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.గీత కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని ఆరవెల్లి గ్రామంలో గుడుంబా స్థావరాలపై సోమవారం ఎస్ఐ సి.హెచ్ సతీష్, పోలీసులు దాడి చేసి 10 లీటర్ల గుడుంబా, 500 లీటర్ల బెల్లం పానకాన్ని ద్వసం చేశారు. ఆరవెల్లి గ్రామంలో గుడుండా అమ్ముతున్నారని సమాచారం మేరకు వెళ్లి తనిఖీ చేయగా గండికోట లచ్చయ్య గుడుంబా తాయరు చేస్తున్నట్లు గుర్తించామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గుడుంబా మండలంలో ఎవరు అమ్మినా, తయారు చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేకాట ఆడుతున్న వ్యక్తుల ఆరెస్ట్

**-5సెల్‌ఫోన్లు, రూ.62800 నగదు స్వాధీనం**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

పేకాట ఆడుతున్నారాన్న పక్కా సమాచారం మేరకు మల్లాపూర్ మండలంలోని వెంపల్లి గ్రామ శివారులోని నారాయణ ఫౌల్ట్రీ ఫారంలో ఆకస్మిక దాడులు నిర్వహించి పేకాటడుతున్న నంద నారాయణ, పుప్పాల అనిల్, భూపెల్లి అంజయ్య, నానం శంకర్, నిమ్మల అనంతరెడ్డిలను ఆరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు మల్లాపూర్ ఎస్సై నవీన్ సోమవారం తెలిపారు. కాగా ఆరెస్ట్ అయిన వ్యక్తుల నుండి 5 సెల్‌ఫోన్లు, రూ.62,800 నగదు స్వాధీనం చేసుకున్నారు.

## కోనరావుపేటలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండల కేంద్రంలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సోమవారం పార్టీ కార్యాలయం అవరణలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో జిల్లా అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉందన్నారు. తన నాయకత్వంలో పని చేయడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శరాములు,సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, ఎంపీటీసీ చారీ,నాయకులు ప్రతాపరెడ్డి,శంకర్‌గౌడ్,శ్రీనివాస్‌గౌడ్,మహేష్‌యాదవ్, సంతోష్‌తో పాటు ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన జన్మదిన వేడుకలను కోరుట్ల ఎమెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్ ఆధ్వర్యంలో బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుత దేశంలో ఎక్కడా లేని విధంగా యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కీలకపత్రా పోషిస్తున్నారన్నారు. మంత్రి కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న కాలంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కీలక బాధ్యతలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

**మండలంలో...**

కోరుట్ల రూరల్ : మండలంలోని అయిలాపూర్ గ్రామంలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోరుట్ల ఎమెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బర్త్‌డే కేక్‌కట్ చేశారు. ఈ ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, సర్పంచ్ పిడుగు రాధసందయ్యలతో పాటూ ఆయా గ్రామాల సర్పం చ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఎమెల్యే రమేష్ బాబు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్లు, వృద్ధులు, పారిశుద్ధ్య కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య రిటైర్డ్ ఎస్ఈ గోవిందరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నాగేశ్వర్‌రావు, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సోమ దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బొడ్డు బాలు, సింగిల్ విండో చైర్మెన్ చుక్కదేవరాజం, నాయకులు ఆంజనేయులు, గంగరాజం, రఫీ, స్వామి, వసంతనరేందర్, శ్రీనివాస్, లింబాద్రి, రవి, వెంకటేశ్వర్‌రావు ఆదిరెడ్డి, మహేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, గంగాధర్, నర్సయ్య, మహేందర్, దశగౌడ్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

కోరుట్ల, ప్రభాతవార్త

మణిపూర్ ఏర్పడిన అల్లకల్లోల పరిస్థితులను పరిష్కరించలేని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని వెంటనే తన పదవి నుండి బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని పలు ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ, టీజీఎస్, ఏడీడబ్ల్యూఏ, వడ్డెర వృత్తిదారుల సంఘం, కేవీపీఎస్, తెలంగాణ రైతు సంఘం, ప్రజా సంఘాలు డిమండ్ చేశారు. పట్టణంలోని బిఆర్.అంబేడ్కర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతినాయక్ మాట్లాడుతూ మణిపూర్ ఆది వాసి మహిళల నగ్న ప్రదర్శన, లైంగిక దాడులు, హత్యలు జరుగుతున్న నియంత్రించలేని రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన తీసుకురావాలన్నారు. ఇప్పటికే వంద మంది చనిపో యారని, ఇంటర్నేట్ సేవలను నిలిపివేయడం వల్ల అక్కడ జరుగుతున్న ఆటవిక చర్యలు ప్రపంచానికి తెలియడం లేదన్నారు. రెండు నెలలకు పైగా అనేక హింసలు, అత్యాచారాలు కొనసాగుతున్న ప్రధానమంత్రి ఏమి పట్టనట్లుగా వ్యవహరించడం దారుణమన్నారు. లైంగిక దాడికి పాల్పడిన



దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లానాయకుడు పోషణ, కేవీఎస్‌పీ నాయకుడు గుమ్మడి రమేష్, ఏడబ్ల్యూఏజెడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రజియాసుల్తానా, నాయకురాళ్లు పవిత్ర, పద్మ, వసంత, సనా, నాయకులు కొండన్న, అంజత్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నరి ్సంగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు పరామర్శించారు. పట్టణానికి చెందిన దిశ పాత్రికేయుడు గుండేటి కిరణ్ గుండెపోటుతో, బ్రహ్మన్నగారి శంకర్ శర్మ తండ్రి బ్రహ్మయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటామన్నారు. పట్టణంలోని వేములవాడరోడ్‌లో గల కుడుదుల ఎల్లవ్వ మృతి చెందగా, ఆమె పార్థివ దేశానికి పూలమాలలు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఎంఏ.నయీం, యూత్ అధ్యక్షుడు రిజ్వాన్, సహాయ కార్యదర్శులు ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజత్‌గుప్తా, నాయకులు చిట్యాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను చిన్న చూపు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలో గత 19 రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనమేని చక్రధర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులపై చిన్న చూపు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన, ఆమోద యోగ్యమైన డిమాండ్లను నెరవేర్చడం లేదని, గత 19 రోజులుగా కొనసాగుతున్న సమ్మె కారణంగా గ్రామాల్లో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతావుంటే వాటి మధ్య కేకులు కోసి సంబురాలు జరుపుకున్నారని, కానీ పక్కనే టెంట్ కింద సమ్మె చేస్తున్న కార్మికుల కష్టాలు కనబడట్లేదా అని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని బిజెపి తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు మెంగని మహేందర్, మీస శంకర్, ఎం.దేవేందర్, బండి శ్రీకాంత్ తదితరులున్నారు.

## యువతకు ఆదర్శప్రాయుడు మంత్రి కెటిఆర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యువతకు ఆదర్శప్రాయుడు రాష్ట్ర ఐటి, పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ అని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను ఆయన ఆధ్వర్యంలో ఆర్జీ 2 టిబిజికెఎస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ జన్మదిన కేక్‌ను ఆయన కట్ చేసి పంచారు. యువతకు ఉద్యోగాలు కల్పించడం కోసం దేశ విదేశాలు పర్యటిస్తూ ఎన్నో పరిశ్రమలను తెలంగాణకు తీసుకు వచ్చి ఉపాధి కల్పిస్తున్న ఘనత మంత్రి కెటిఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఐటి రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందంటే మంత్రి కెటిఆర్ ప్రత్యేక దృష్టి వల్లనే అది సాధ్యమైందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇనుముల సత్యం, శ్రీనివాస్ రెడ్డి, కొంగ రవీందర్, సురేందర్, మల్లికార్జున్, రవీందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, అనిల్ రెడ్డి, రంగిశెట్టి వెంకన్న, బేతి చంద్రయ్య, దాసరి శ్రీనివాస్, సూర్య శ్యాం, తోకల సమ్మయ్య, శ్రీనివాస్, సదుల సంతోష్, గజ్జి ఒదెలు, వెంకట్ రెడ్డి, ముక్కెర మహేందర్, సవుడా శ్రీనివాస్, వెంకట రెడ్డి, వైకుంఠం, సైదులు, బర్ల రాజేందర్, రాకేష్ తదితరులున్నారు.






## ఆలయంలో పూజలు

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని జేమా నాయక్ తండా-కలిగోట గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ జగదాంబ - శ్రీశ్రీ శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ నూతన ఆలయంలో శిఖర ధ్వజ స్థంభ, నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు గోవిందరావు, వేంకటేశ్వర్‌రావు, స్థానిక సర్పంచ్ సరోజసీతారాం, ఎంపీటీసీ దేవేంద్రగంగారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ చుక్క దేవరాజు, ఎఎంసీ మాజీ చైర్మెన్ నాగేశ్వర్‌రావు, కోఆప్షన్ సభ్యులు రఫీ, శేఖర్, శ్రీనివాస్, మహేష్, భగవాన్, శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ


కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఆదర్శ మోటర్స్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు సోమవారం పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆదర్శ మోటర్ ్స నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా సేవా దృక్పథంతో 120మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 8నోట్ పుస్తకాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ మోటర్స్, ఆదర్శ గ్రూప్స్ అధినేత బూరుగు సత్యనారాయణగౌడ్, పడాల నారాయణగౌడ్, తాటికొండ ప్రవీణ్, బొల్లపెల్లి శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతి, ఉపాధ్యాయులు సలామొద్దీన్, కృష్ణమోహన్, సంతోష్‌రెడ్డి, అక్బర్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పవర్ లిఫ్టింగ్ చాంఫియన్‌కు ఫిట్ క్లబ్ జిమ్ యువకులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర స్థాయి జిల్లా పవర్ లిఫ్టింగ్ చాంఫియన్ షిప్ పవర్ లిఫ్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైద రాబా ద్‌లో జరిగింది. ఈ పో టీల్లో కోరుట్లకు చెందిన ఫిట్ క్లబ్ జిమ్ యువకులు ఠాకూర్ ప్రవీణ్‌సింగ్, బోలిపెటి మణిదీప్, గోరు సాయిచైతన్యలు హాజరయ్యారు. ఈ పోటీల్లో 74కిలోల సబ్ జూనియర్ కేటగిరిలో ముగ్గురు యువకులు గోల్డ్‌మెడల్ సాధించారు. వీరిని జిమ్ నిర్వాహకులు ఉరుమల్ల చరన్ అబినందించారు.

# జగిత్యాల వార్త

## స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మర్రిపెల్లి శ్రీనివాస్,కార్యదర్శిగా అల్లె రమేష్

జగిత్యాల,ప్రభాతవార్త :



కరీంనగర్ పట్టణంలోని హోటల్ తారకలో తెలంగాణ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ మీటింగ్‌లో 33 జిల్లాలకు సంబంధించిన జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు,ట్రెజరర్‌లను నియమించగా జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మర్రిపెల్లి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా అల్లె రమేష్,కోశాధికారిగా సామల ప్రవీణ్‌లను నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు ఇ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వి.నరేంధర్ తెలిపారు.ఈ నియామకం 2 సంవత్సరాల వరకు కొనసాగుతుందన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో 3వ సారి జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ జగిత్యాల జిల్లాలో పూర్తి స్థాయి కార్యవర్గాన్ని నియమించి కరాటే అభివృద్ధికి పాటు పడుతానన్నారు. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## మెడికల్ ఆఫీసర్ పోస్టులకు ధరఖాస్తు ఆహ్వానం

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఏఆర్‌టి సెంటర్ జగిత్యాలలో మెడికల్ ఆఫీసర్స్ పోస్టులు-02 కాంట్రాక్టు ఉద్యోగాల నియమాకాలకు సూపరింటెండెంట్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెడికల్ ఆఫీసర్స్ పోస్టులు(2) విద్యార్హతలు ఎంబిబిఎస్,ఎండి డిప్లొమా కలిగి ఉండాలన్నారు.వయోపరిమితి 62 సంవత్సరాలు మించరాదన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత దృవ పత్రాలతో తేది 1 ఆగస్టు 2023 నుండి 8 ఆగస్టు 2023 సాయంత్రం 4 గంటల లోపు ఏఆర్‌టి సెంటర్ రూ.నెంబర్.41,జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (పాత బస్టాండ్) జగిత్యాల చిరునామాలో ధరఖాస్తులను స్వీకరించబడునని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ వెల్లడించారు.

## గొల్లపల్లిలో ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం గొల్లపల్లి మండల శాఖ,గొల్లపల్లి మండల యూత్ కన్వీనర్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకరయ్య,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,మాజీ ఎఎంసి చైర్మన్ ముస్కు లింగారెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ ముస్కు నారాయణరెడ్డి,ఎఎంసి వైస్ చైర్మన్ లింగారెడ్డి,బిసి సెల్ మండల అధ్యక్షుడు కిషన్,మండల యూత్ అధ్యక్షుడు రవీంధర్,మండల యూత్ కన్వీనర్ రామచరణ్‌రెడ్డి,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ మారంపెల్లి బాబు,మల్లన్నపేట ఎంపిటిసి రాజన్న,మాజీ ఎంపిటిసి కొక్కుల భూమయ్య,మార్కెట్ డైరెక్టర్ చాడ వెంకటరమణ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తన్న,మాజీ సర్పంచ్ రాజన్న,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మ్యాదరి రమేష్,మార్కెట్ డైరెక్టర్ జెరిపోతుల నరేష్,గ్రామ శాఖ సెక్రటరీ బొల్లం రమేష్,గొల్లపల్లి వార్డు మెంబర్ బుచ్చిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రత్నం,యూత్ నాయకుడు సూర్య,గ్రామ శాఖ అధ్యక్షులు అంజి,వెంకట్,లచ్చయ్య, శ్రీను,మల్లయ్య,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 58 మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 16 లక్షల 77 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రూరల్ మండల ప్రజాప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని హైస్కూల్లోని 150 మంది విద్యార్థిని,విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులను అందజేసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల ఎంపిపి మేనిని స్వర్ణలత,సర్పంచ్ల ఫోరం మండల అధ్య క్షులు పునుగోటి కృష్ణారావు,సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్,ఎంపిటిసి సామల లక్ష్మణ్,ఊట్కూరి మల్లారెడ్డి,కో ఆప్షన్ సభ్యులు నసీరుద్దిన్,పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష గౌడ్,సర్పంచులు గరిగంటి మల్లేషం,ఏగుర్ల తిరుపతి, పిల్లి మల్లేషం,మల్యాల మహిపాల్, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నేరెళ్ల మహేష్,యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి,అబ్దుల్ సుకూర్,బండి రాజు,వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్,మొగిలి రాకేష్,కాయిత రాజు,ఉప సర్పంచ్ కోలాపురం రమేష్,నాయకులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,ప్రభుదాస్,రాజుపాల్,వెంకటి,నరేష్,తదితరు లు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మహిళలు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో మహిళ స్వశక్తి సంఘ సభ్యురాలు ఎన్ఆర్ఎల్‌యం ద్వారా రూ.5 లక్షలు రుణంతో ఏర్పాటు చేసిన ధనలక్ష్మి సహజ పిండి వంటలు హోంఫుడ్ యూనిట్‌ను ప్రారంభించడం జరిగింది.ఈ సం దర్బంగా ఎమ్మె ల్యే మాట్లాడు తూ తెలంగాళణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని అలాగే మహిళల సంక్షేమానికి కూడా ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెడు తున్నారని ఆసరా పించన్లు,మహిళ సంఘాలకు వడ్డీ రాయితీ,ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు సంఘ అర్హతను బట్టి లక్ష నుండి ఇరువై లక్షలు వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారుమండలంలో లక్ష్మీపూర్, అంతర్గాం, జాబితాపూర్, అనంతారం, కల్లెడ, సంగంపెల్లి,మోతె,తదితర గ్రామాల్లో మహిళ సంఘాల వారు మంచి యూనిట్లను నెలకొల్పి పలువురికి ఆద ర్శంగా నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రప్రసాద్,రైతు బంధు మండల కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి,సర్పంచ్ మమత సతీష్, ఎంపిటిసి స్వప్న శ్రీనివాస్,ఆత్మ చైర్మన్ రాజిరెడ్డి, ఎపిడి సుధీర్,ఎంపిడివో రాజేశ్వరి,డిపియంలు వెంకటేశం,మల్లేషం,మహాత్మాగాంధీ నేషనల్ ఫెలో నవ్య,ఎస్బీఐ ఎడిబి జగిత్యాల బ్రాంచి ఛీఫ్ మేనేజర్ మహేష్,ఎస్‌బిఐ కొత్త బస్టాండ్ బ్రాంచి మేనేజర్ శ్రీకాంత్,ఎపియం గంగాధర్,సెర్ప్ అధికారులు చంద్రకళ,త్రివేణి,దాస్,నాయకులు జలేంధర్,కొత్తూరి తిరుపతి, మహేష్, రంజిత్,రాజు,దిలీప్,రమేస్,గంగారాం,సూర్యప్రకాష్,శ్రీనివాస్,మోహన్,సర్పంచ్ నారాయణగౌడ్, నాయకులుచిర్ర నరేష్, లక్ష్మణ్,రాజు, సత్తిరెడ్డి, మోహన్‌రెడ్డి,మాజీ జిల్లా సమాఖ్య కార్యదర్శి మారు,సత్తవ్వ,మండల సమాఖ్య సభ్యులు సునీత, సంధ్య,శ్రీలత, భవాని, విఓఏలు, మహిళలు,తదితరులు హాజర య్యారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎంపిపి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన చెవుల వెంకటేషంకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారంతో ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.52,500/- విలువగల చెక్కును సోమవారం ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి నక్క శంకరయ్య,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు చెవుల రవీంధర్ చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,యూత్ కన్వీనర్ కిష్టంపేట్ రామచందర్‌రెడ్డి,గ్రంథాలయ డైరెక్టర్ మారంపెల్లి బాబు,గురజాల బుచ్చిరెడ్డి,చాడ వెంకటరమణ,తూర్పటి అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపికి వినతిపత్రం అందజేసిన గ్రామ పంచాయతీ కార్మికులు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు 19వ రోజు సమ్మెలో సోమవారం స్థానిక ఎంపిపి మెన్నేని స్వర్ణలత-రాజనర్సింగరావుకి, జెడ్పిటిసి సభ్యులు పునుగోటి ప్రశాంతి-కృష్ణరావు,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సమ్మెకు మల్యాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సింగిరెడ్డి తిరుపతిరెడ్డి సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు కోమటి చంద్రశేఖర్,కారోబార్‌ల సంఘం మండల అధ్యక్షులు నిషాని రవీంధర్,దేవయ్య, పర్వతాలు,సత్తయ్య, సంతోష్,రంజిత్,లచ్చయ్య,లక్ష్మి,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఎస్‌కెఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల జగిత్యాలలో తెలంగాణ ప్రభుత్వంచే ఉచితంగా పంపిణీ చేయబడిన పాఠ్యపుస్తకాలను ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగభూషణం,అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసినందుకు విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

సారంగాపూర్,ప్రభాతవార్త :



ఆర్యవైశ్య సంఘంలోని అల్పాదాయులకు ఒక లక్ష సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందజేసేటట్లు చూడాలని డిమాం డ్లతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం మండల తహాశీల్దార్ రవీంధర్‌కు మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు అందజేశారు.సంఘం డిమాండ్‌లను పై అధికారులకు నివేదికను పంపిస్తామని తహాశీల్దార్ అన్నారని నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహంకాళి రాజన్న,మండల ఆర్య వైశ్య,అధ్యక్షులు మరియాల రాజన్న,ప్రధాన కార్యదర్శి యాసాల మల్లికార్జున్,గంప శ్రీనివాస్,గంప కిషన్,యాసాల మనోహర్,ఎర్ర మధుసూధన్,కాశానగొట్టు శ్రీనివాస్,జొన్నల సత్యనారాయణ,జొన్నల రాజేశం,ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# వరి వేస్తే ఉరి అన్నోడిని మర్చిపోదామా...?

**-టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



వరి వేస్తే ఉరి అన్నోడిని మర్చిపోదామా...? అని రైతులను టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ ప్రశ్నించారు. సోమవారం టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదేశాల మేరకు ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రుత్త నారాయణ మాట్లాడుతూ రైతన్న కష్టాల్లో ఉన్నప్పుడు, కల్లాల్లో పడిగాపులు పడినప్పుడు, వరా్్లతో నష్టపోయినప్పుడు , తాలు తరుగు పేరుతో రైస్ మిల్లులు, వ్యాపారులు క్వింటాల్‌కు 10 కిలోల కోత పెట్టి మీ కష్టాన్ని దోచినప్పుడు, ఋణమాఫీ గాక బ్యాంకులు మీ పేర్లను ఎగవేతదారులుగా, డిపాల్టర్లుగా ప్రకటించి మీ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినప్పుడు...ఏడ ఉన్నారు మీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు...ఒక్క సారైన వచ్చి కనీసం రైతులను ఓదార్చి పోయారా, మన ఊర్ల కొచ్చి మాట సాయం చేసిన పాపాన పోయిండ్రా..మృతి చెందాకరైతు భీమా, అరకొర వచ్చే రైతు బంధు పేరు చెప్పి అని్న రాయితీలు, వసతులను పంట బోనస్‌లను ఎగ్గొట్టిన వీల్లకు ఏనాడైనా గుర్తుకు ఒచ్చిండా గిట్టుబాటు ధర అడిగితే ఖమ్మం, భువనగిరిలో రైతులకు బేడీలు వేసినప్పుడు ఏడున్నరు వీల్లంతా ఖర్మను నమ్ముకుని కాడి పట్టి రైతులు వ్యవసాయం చేసి బతుకుతుంటే ధరణి తెచ్చి గత్తర లేపిండ్రు అని...రాత్రికి రాత్రి కంప్యూటర్‌లో పేర్లు మారి్చ లక్షల ఎకరాలను కాజేసింద్రు...అసలు భూమికి భద్రత లేకుండా చేసింద్రు...భూమి అసామి పేరు మీదా ఉంటదా ఉండదా అని నిద్ర లేకుండా అని ప్రశ్నించారు.బిఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మాల్సిన అవసరం రైతులకు లేదని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నించాలని రైతులకు తెలిపారు. సబ్సిడి, విత్తన సబ్సిడి ఇన్‌పుట్ సబ్సిడి ఎప్పుడని బిఆర్ఎస్ నాయకులను నిలదీయండి తెలిపారు. ప్రతిరోజు ముగ్గురు తెలంగాణ రైతన్నల ఆత్మహత్యలు ఎందుకుని నిలదీయలని తెలిపారు. ఇండ్ల మధ్యకు వచ్చి ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నిలదీయాలని ఇటువంటి అవకాశాన్ని వదలద్దని రైతులకు, ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్, నాయకులు ఎఆర్ అక్బర్, నాయకులు కల్లెడ గంగాధర్, ఎండి ఫిరోజ్ బాబా, వసీద్, కొరె రాజ్‌కుమార్, ఎండి అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## సంఘ కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు మల్లాపూర్ ఒబన్న ఒడ్డెర యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒబన్న ఒడ్డెర కులాస్థుల సంఘ భవన కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం రూ.10లక్షల నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను సంఘ అధ్యక్ష, సభ్యులు శాలువతో ఘన సన్మానం చేశారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒబన్న ఒడ్డెర యువజన సంక్షేమ సంఘంకు తప్పకుండా రూ.10లక్షల నిధులు ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరు చేస్తానని సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు గండికోట రాజేందర్, ఉపాధ్యక్షుడు శ్రీను, సభ్యులు నరేష్, శివరాత్రి శివాజీ, నవీన్, గంగ నర్సయ్య, శ్రావణ్, మహేష్, లక్ష్మణ్, రాజయ్య, రాధ, నర్సమ్మ, శాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కెటిఆర్ పుట్టినరోజు వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఐటి,మున్సిపల్ మంత్రి కెటిఆర్ పుట్టినరోజు సందర్భంగా మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో సోమవారం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అని్న స్కూల్లో అభివృద్ధి పనులు, సంఘ భవనాలకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు,బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మార్గం గంగాధర్, మండల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు స్వచ్ఛ సర్వేక్షణ్ ఓటింగ్ నిర్వహించేలా చైతన్యపరచాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పట్టణ ప్రజలు స్వచ్ఛ సర్వేక్షణ్ ఓటింగ్ నిర్వహించేలా మున్సిపల్ సిబ్బంది, ఆర్పిలు చైతన్యపరచాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ తెలిపారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ సిబ్బందితో, ఆర్పిలతో సమావేశం నిర్వహించారు. ఈమేరకు చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ పై ప్రజలకు మున్సిపల్ సిబ్బంది, ఆర్పిలు అవగాహన కల్పించి చైతన్య పరిచి ఓటింగ్‌లో ప్రజలు పాల్గొనేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, కార్యాలయ సిబ్బంది, ఆర్పిలు పాల్గొన్నారు.

## రైతు బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



వర్షాకాలం ఆరంభంలో రైతులకు అందవలసిన రైతు బంధు నిధులను ప్రభుత్వం ఇప్పటికి విడుదల చేయకపోవడం శోచనీయమని ప్రభుత్వం స్పందించి రైతు బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయా ఆవరణలో ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో ఆకాల వర్షాలతో అతలకుతలామైన రైతాంగానికి కనీస అవసరాల కోసం రైతు బంధు డబ్బులు కూడా ఖాతాలో జమ చేయకపోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి దశాబ్ది ఉత్సవాల పేరిట ఎన్నికల వందుగలు జరుపుకునే ప్రభుత్వానికి రైతుబంధు నిధుల విడుదలలో జాప్యంమెందుకో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.సకాలంలో అందవలసిన రైతు బంధు నిధుల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని ఐదు ఎకరాల లోపు భూమి కల్గిన రైతులకు రైతుబంధు నిధులు రాగా, ఐదు ఎకరాలకు పైబడిన వారికి రైతుబంధు నిధులు ఇప్పటికి అందలేవని, జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 50కోట్లకు పైగా నిధులు రావాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రోల్ల హనుమండ్లు యాదవ్, న్యాయవాదులు సురభి ఆశోక్, పొట్ట రాజేశ్వర్, పెంట ప్రణయ్, అంబటి హనుమండ్లు, చిదుగు కృష్ణ, గడవ విమల్, రాజేశ్వర్, అసిఫ్, హరికుమార్, అజీమ్, కొమొరెడ్డి శంకర్, పొట్ట గోపి, షేర్ భరత్, తదితరులు పాల్గొన్నారు.

## బంగారం విక్రయానికి అనుమానస్పద వ్యక్తులు వస్తే సమాచారం అందించాలి

**-మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

అనుమానస్పద వ్యక్తులు బంగారం విక్రయించాడానికి దుకాణాలకు వస్తే సమాచారం అందించాలని మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ బంగారు వర్తక వ్యాపారులకు సూచించారు. సోమవారం పట్టణంలోని మెట్‌పల్లి స్వర్ణకార సంఘంలో బంగారు వర్తక, వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో మెట్‌పల్లి సిఐ మాట్లాడుతూ తమ దుకాణాలకు ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు, గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి బంగారం విక్రయించడానికి ప్రయత్నిస్తే పోలీసులకు సమాచారం అందించి సహాయపడాలని సూచించారు. విక్రయిస్తున్న బంగారం దొంగ బంగారం లేదా విక్రయిస్తున్న వారిదేన అని తెలియకుండా వర్తక వ్యాపారులు బంగారం కొనకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్యాంరాజ్, బంగారు వర్తక వ్యాపారస్థులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుపై బూత్ లెవల్ అధికారులకు అవగాహన

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

ప్రస్తుతం నిర్వహిస్తున్న ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఓటర్ల అభ్యంతరాలపై సంబంధిత సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని మెట్‌పల్లి తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. సోమవారం మెట్‌పల్లి మండల పరిషత్ సమావేశం మందిరంలో బూత్ లెవల్ అధికారులకు ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ మేరకు తహసీల్దార్ మాట్లాడుతూ 18సం.లు దాటిన ప్రతి ఒక్క వ్యక్తి ఓటు నమోదు కార్యక్రమంలో తమ వివరాలు నమోదు చేయించుకోనేలా వివరించాలని అలాగే ఓటరు ఐడిలోని వివరాలలో ఏమైనా తప్పులుంటే వాటి సరిచేసేలా వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్, బొమ్మెన చిన్నయ్య, పెరంబూర్ లింబగిరి స్వామి, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలలో బిల్‌బుక్, రిజిష్టర్‌లలో వివరాలు నమోదు చేయాలి

**-వ్యవసాయాధికారి షాహిద్ ఆలీ**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



రైతులకు విక్రయిస్తున్న ఎరువులు, పురుగుల మందు, విత్తనాల వివరాలను ఎరువుల దుకాణాల యాజమానులు తమ బిల్‌బుక్, రిజిష్టర్‌లలో వివరాలు నమోదు చేయాలని వ్యవసాయాధికారి షాహిద్ ఆలీ తెలిపారు. సోమవారం మెట్‌పల్లి మండలంలోని రేగుంట, మెట్లచిట్టాపూర్ గ్రామాలలో ఎరువుల దుకాణాలను వ్యవసాయాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ సంబంధిత బిల్‌బుక్, రిజిష్టర్‌లను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేసి అప్‌డేట్ చేయాలని లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుల మందు వంటి ఏ సామాగ్రి కొనుగోలు చేసిన విధిగా రసీదు తీసుకోవాలని సూచించారు.

## పోగోట్టుకున్న ఫోన్ అప్పగింత

కోనరావుపేట,ప్రభాతవార్త



సెల్ ఫోన్ పోగోట్టుకున్న బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని జై సేవాలాల్ తండాకు చెందిన గుగులోతు కిషోర్ జూన్ 28లో నిమ్మపల్లి నుంచి సిరిసిల్లకు బైక్ పై వెల్లతుండా తన రియల్ మీ సెల్ ఫోన్ పడిపోయిందని ఫిర్యాదు చేశాడని తెలిపారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా బాధితుడి సెల్‌ఫోన్ గుర్తించి, కిషోర్‌కు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఉపా చట్టాల కేసులన్నింటిని వెంటనే ఎత్తివేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణలో నమోదు అయిన ఉపా చట్టాల కేసులన్నింటిని వెంటనే ఎత్తి వేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు విరసం నుంచి రివేరా, పౌర హక్కుల సంఘం నుంచి నక్క నారాయణ రావు, మాదన కుమారస్వామి హాజరై ఉపా చట్టాల దుర్వినియోగంపై సుదీర్ఘంగా మాట్లాడారు. రౌండ్ టేబుల్ సమావేశం నిర్బంధ వేదిక కన్వీనర్లు విరసం నుంచి బాలసాని రాజయ్య, పౌర హక్కుల సంఘం నుంచి శ్రీపతి రాజగోపాల్, తెలంగాణ ప్రజా ఫంట్ నుంచి గుమ్మడి కొమురయ్య నిర్వహించారు. ఈ సమావేశంలో పలు తీర్మాణాలు చేశారు. తెలంగాణలో నమోదు అయిన ఉపా చట్టాల కేసులన్ని ఎత్తివేయాలని, దేశంలో ఉపా చట్టం కింద అరెస్టయిన మేధావులను, ప్రజలను విడుదల చేయాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పుల్ల సుచరిత, నారా వినోద్, బొడ్డుపల్లి రవి, గడ్డం సంజీవ్, యాదనవేన పర్వతాలు, బండారి రాజలింగు, గాఅండ్ల మల్లేశం, తాండ్ర సదానందం, ఎరుకల రాజన్న, ముదిమాడుగుల మల్లన్న, జి.రాములు, విశ్వనాథ్, వెల్తురు సదానందం, రత్నకుమార్, పొన్నం రాయమల్లు, బియ్యల స్వామి, రెడ్డి రాజుల రాజన్న, మంచినీళ్ల లింగన్న, సల్ల రవీందర్ రెడ్డి తదితరులున్నారు.






## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కందికట్ల జానమ్మ, దొడ్ల రాజమల్లు ఇటీవల అనారోగ్యానికి గురి కాగా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్‌ఎఫ్ దరఖాస్తు చేసుకున్నారు. కాగా కందికట్ల జానమ్మకు 19,500 రూపాయల, దొడ్ల రాజమల్లుకు 12వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో ముత్తారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి చేతుల మీదుగా బాధితులకు సోమవారం చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, వార్డు సభ్యులు ఆకోజు అశోక్ చారి, బైరి రాజు, నాయకులు మారుపాక కరుణాకర్, బందెల మల్లయ్య, యూత్ నాయకులు వీరగోని అంజి, లక్కం రాజు, కొలిపాక శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివనగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి క్యాంప్ కార్యాలయం ఎదుట బైపాస్ రోడ్డులో మొక్కలు నాటరు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు, బెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, నాయకులు చీటి నర్సింగరావు, బొల్లి రామ్మోహన్, మ్యాన రవి, కమాలకర్, కౌన్సిలర్ శైలజ, మాదవి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా బస్సు పాస్‌ల పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణంలో మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా నాయకులు బొల్లి రామ్మోహన్ ప్రభుత్వ పాఠశాల 400 మంది విద్యార్థులకు బస్సు పాస్‌లు అందజేశారు. సోమవారం మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో బొల్లి రామ్మోహన్ కేక్ కట్ చేసి విద్యార్థులకు బస్సు పాస్‌లు అందజేశారు. విద్యార్థులు మంత్రి కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## చందుర్తి ఎస్ఐగా అశోక్

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి ఎస్ఐగా సిరిసిల్ల అశోక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐగా పని చేసిన జిల్లెల రమేష్ వేములవాడ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహి స్తున్న సిరిసిల్ల అశోక్‌ను చందుర్తికి బదిలీ చేయగా, సోమవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ చందుర్తి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తమవంతుగా కృషి చేస్తామని అన్నారు. నూతన ఎస్ఐకి సిబ్బంది స్వాగతం పలికారు. ఎస్ఐ అశోక్ మర్యాదపూర్వకంగా సిఐ కిరణ్ కుమార్, డిఎస్పి నాగేంద్ర చారిని కలిశారు.



## కోనరావుపేట ఎస్సైగా అంజనేయులు బాధ్యతల స్వీకరణ

కోనరావుపేట, ప్రభాతవార్త

కోనరావుపేట ఎస్సైగా అంజనేయులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన నేరేళ్ల రమాకాంత్ ఎల్లారెడ్డిపేటకు బదిలీ పై వెళ్లగా, అతని స్థానంలో కామారెడ్డి జిల్లా నుంచి ఇక్కడికి బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం పూర్తిగా ఉండాలన్నారు. అదేవిధగా ఏదైనా సమస్యలుంటే నేరుగా తమను సంప్రదించాలన్నారు.



## ముస్తాబాద్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన శేఖర్

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలంలో పని చేసిన ఎస్ఐ వెంకటేశ్వర్లు తంగళపల్లి మండలానికి బదిలీపై వెళ్లగా, ముస్తాబాద్ నూతన ఎస్ఐగా కె.శేఖర్ బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని, ప్రజల పట్ల పోలీసులు ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అవలంబిస్తారని తెలిపారు.

## ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను పెద్దపల్లి జడ్పి చైర్మన్ ఆదేశాలతో ముత్తారం బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తారం మండల కేంద్రంలో సోమవారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ మంత్రి కెటిఆర్ జన్మదిన కేకను కట్‌చేసి సంబురాలు నిర్వహించారు. మంత్రి కెటిఆర్‌కు ఆ భగవంతుని ఆశీస్సులుండాలని, నిండు నూరేళ్ల కలకాలం వర్ధిల్లాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జడ్పిటిసి స్వర్ణలత అశోక్, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మాజీ ఎంపిపి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పప్పు చంద్రమౌళి, సర్పంచ్‌లు వెల్తూరి సంపత్ రావు, నెత్తెట్ల మహేందర్, మేడగోని సతీష్, పులిపాక నగేష్, ఎంపిటిసిలు బియ్యాని శ్యామల సదానందం, రామగల్ల పోచమ్మ మధూకర్, ఉప సర్పంచ్ ఓదెలు, మండల యూత్ అధ్యక్షుడు రావుల సతీష్, గ్రామ అధ్యక్షుడు అలవోజు రవీందర్, నాయకులు దుబాసి శ్రీను, భూపల్లి మొగిలి, తిత్తుల శ్రీనివాస్, పుల్లూరి బాబు, రాంప్రసాద్, ఓంకార్, రవి తదితరులున్నారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలో కెటిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. పలు గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు నిర్వహించిన అనంతరం కేకులు కట్ చేసి కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రజల దీవెనలు కెటిఆర్‌కు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి జనగామ శరత్ రావు, జడ్పిటిసి గుండం నర్సయ్య, మండల రైతు బంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయ రామారావు, కొండ శ్రీనివాస్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు, మాజీ ఎంపిటిసి పారిపెల్లి శ్రీనివాస్, మహిళా నాయకురాల్లు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిగిలి ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జులై 26న ఇంటర్ మొదటి సంవత్సరం ఎస్సీ కేటగిరిలో మిగిలి ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు, అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని టిఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జిల్లా సమన్వయ అధికారి ఎం.మంజుల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ రీజియన్‌లోని పెద్దపల్లి జిల్లాలోని మల్లాపూర్, గర్రెపల్లి, మంథని, రామగుండం, నంది మేడారం, పెద్దపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎస్సీ కేటగిరిలో మిగిలి ఉన్న ఖాళీ భర్తీ కోసం జులై 26న ఉదయం 10గంటలకు స్పాట్ అడ్మిషన్ కోసం కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్రెపల్లిలోని టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్ కళాశాలలో నిర్వహించే కౌన్సెలింగ్‌లో మార్చి, జూన్ 2023 మాసంలో పదవ తరగతి పాస్ అయిన బాల, బాలికలు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని ఎం.మంజుల ఆ ప్రకటనలో తెలిపారు.

## చందుర్తిలో కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల దీక్షలు

చందుర్తి, ప్రభాతవార్త.



తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి, రుద్రంగి మండలాల గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలు సోమవారంతో 19వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ గతంలో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు నెలకు 19వేల రూపాయల వేతనం ఇవ్వాలని, మృతి చెందిన కార్మిక కుటుంబాలకు పది లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని, అర్హత కలిగిన కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మల్యాల నర్సయ్య, గంధం ప్రదీప్, పోతు రాజేశం, పంచాయతీ కార్మికులున్నారు.

# ఉద్యమానికి ఊపిరి పోసింది వార్త దినపత్రిక.. మంత్రి హరీష్‌రావు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం నష్టపోయిన తీరుతెన్నులపై, సబ్బండ వర్గాల ప్రజలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, విరోచిత శాంతియుత పోరాటం చేస్తున్న తెలంగాణ ప్రజల ఉద్యమాన్ని ఆనాడు అత్యధిక సర్క్యులేషన్ ఉన్న ఆ రెండు పత్రికలు (వార్త, ఈనాడు) ఉద్యమానికి ఊపిరిగా నిలబడి, ఉద్యమ తీరును పత్రికల ద్వారా ప్రజలకు అందించడంలో వార్త దినపత్రిక, ఉద్యమ కథనాలను ఊవెత్తున్న లేచి ప్రజలకు అందించడంలో వార్త పత్రిక మరవలేనిదని, రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. 2001వ సంవత్సరంలో తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ పక్షాన ప్రజలకు అండగా నిలిచిన వార్త పత్రిక ఇప్పుడు కూడా ఉంది. జర బక్కవడ్డది. ఆ పత్రికల స్ఫూర్తి తెలంగాణ ప్రజలకు అండగా నిలిచిందని మంత్రి హరీష్‌రావు 23 సంవత్సరాల చరిత్రను నెమరువేసారు. హుజురాబాద్‌లో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన మంత్రి హరీష్‌రావు అప్పటి పరిస్థితులను గుర్తుచేస్తూ, ఉద్యమానికి ఊపిరిపోసిన వార్త పత్రికను హరీష్‌రావు గుర్తుచేసి కొనియాడడం పట్ల వార్త పాఠకులు సర్వత్ర హర్షం వ్యక్తం చేసారు. ఆ పత్రికలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని హరీష్‌రావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమాలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, విప్ కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సతీష్‌కుమార్, రసమయి బాలకిషన్, సిఎండి ప్రభాకర్‌రావు, జెడ్పి చైర్‌పర్సన్ విజయలతో పాటు పలువురు పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

**- పరిష్కారం కానివి దరఖాస్తుదారునికి సవివరంగా తెలపాలి**
**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులకు సంబంధించిన సమాచారాన్ని దరఖాస్తుదారునికి సవివరంగా అందజేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ధరఖాస్తుదారుల నుండి వారి సమస్యలను సంబంధించిన ఆర్జీలను కలెక్టర్,అదనపు కలెక్టర్లు స్వీకరించారు.సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం,తగుచర్య నిమిత్తం అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి జిల్లాస్థాయి అధికారులు మాత్రమే హాజరు కావాలని,ముందస్తు అనుమతితో అధికారులు సెలవులు కానీ,రాష్ట్రస్థాయి సమావేశాలకు హాజరు కావాలని అన్నారు.ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఆయా శాఖల అధికారుల పరిశీలించి దరఖాస్తుదారుని సమస్యను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని అన్నారు.ఇప్పటి వరకు 710 ఆర్జీలు ప్రజావాణిలో రావడం జరిగిందని,304 ధరఖాస్తులను పరిష్కరించడం జరిగాయని తెలిపారు.మిగితా 388 ధరఖాస్తులు ఆయా శాఖాధికారుల కార్యాలయంల్లో పెండింగ్లో ఉన్నాయని,వాటిని పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.కాగా ప్రజావాణిలో 36 ధరఖాస్తులు,పలు సమస్యలు వచ్చాయన్నారు.ఆయా శాఖల అధికారులు ఆర్జీలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్‌కు పెన్షన్లు మంజూరు,దళిత బస్తీ,వివిధ శాఖల ద్వారా రుణాలు మంజూరు చేయాలని ట్రాన్స్ జెండర్ల ప్రతినిధులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ ప్రజావాణిలో పించన్ల మంజూరు, దళితబస్తీ, భూసమస్యలు ,దివ్యాంగులకు పెన్షన్లు,తదితర సమస్యలకు సంబంధించిన ఆర్జీలు రావడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,ఆర్డీవోలు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- వారి తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**ఓదెల, ప్రభాత వార్త:** రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులపై తీరుపై ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మండిపడ్డారు. ఓదెల మండలం పోత్కపల్లి రైతు వేదికలో పోత్కపల్లి, శానగొండ, జీలకుంట, రూప్ నారాయణ పేట గ్రామాల రైతులతో కలిసి రైతు వేదికలో రైతన్న సమావేశానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై రైతులతో తీర్మానం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రైతులను అరిగోస పెట్టే కుట్ర చేస్తున్న కాంగ్రెసోళ్ళతో జాగ్రత్తగా ఉండాలని, రైతులకు అన్ని విధాలుగా సౌకర్యాలు చేసిన బిఆర్ఎస్ ను సిఎం కేసీఆర్ ను ఆశీర్వదించండని, 24 గంటల కరెంటు పై కుట్రలు చేస్తున్న కాంగ్రెసోళ్ళను ఊర్లకు వస్తే నిలదీసి తరిమికొట్టాలని సూచించారు. కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండి, రైతుల కంట కన్నీరు కారింది. తెచ్చిన అప్పులకు మిత్తిలు కట్టలేక అన్నదాతల గుండెలు ఆగిపోయాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోని కరెంటు కష్టాలను అంత తొందరగా ఎలా మర్చిపోతామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కష్టాలకు శాశ్వతంగా చరమగీతం పాడాలని అన్నారు. 9 ఏళ్ళలోనే నాలుగున్నర లక్షల కోట్లను ఖర్చు చేసి సరికొత్త రికార్డు సృష్టించారని వెల్లడించారు. మూడు పంటల తెలంగాణ కావాలని బిఆర్ఎస్ సంకల్పం తీసుకుంటే... మూడు గంటల కరెంటు చాలని కాంగ్రెస్ రైతు ద్రోహి విధానాన్ని ప్రకటించిందని మండిపడ్డారు. మూడు పంటల బిఆర్ఎస్ కావాలా.... మూడు గంటల కాంగ్రెస్ కావాలా... తెలంగాణ రైతాంగం తేల్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆళ్ళ రాజిరెడ్డి, ఆకుల మహేందర్, పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సతీష్, అనుబంధ సంఘాల అధ్యక్షుడు గుండేటి మధు, గుర్రం పద్మ, పోతర్ల శ్రీనివాస్, కో ఆప్షన్ ఎండి సాహెర్ ఆలీ బేగ్, సర్పంచులు పత్తి మాలతి సమ్మిరెడ్డి, గుంటి సునీత శ్రీనివాస్, ఎంపిటిసిలు జీల తిరుపతి, రెడ్డి స్వరూప శ్రీనివాస్, ఉప సర్పంచులు వంగ శ్రీనివాస్, మాజీ సర్పంచులు డాక్టర్ రాజన్న, నాయకులు చింతం మొగిళి, గ్రామశాఖ అధ్యక్షులు మాచర్ల రవి, రవీందర్, రాజు, పరశురాం, రైతు సమితి గ్రామాల కో ఆర్డినేటర్‌లు ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సురేష్, రమణా రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చిన మాస్టర్ ట్రైనర్స్

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మండలంలోని బిఎల్ఓ అలాగే బిఎల్ఓ సూపర్‌వైజర్లకు ఓటు హక్కు, ఓటరు హక్కు నమోదు బిఎల్ఓ యాప్ పై వారి విధి విధానాల పైన శిక్షణ కార్యక్రమాన్ని మాస్టర్ ట్రేనర్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశంలో ఎన్నికలు ఎంతో ప్రాముఖ్యతతో కలిగి ఉన్నాయని ఎన్నికలు సజావుగా సాగాలంటే ఎంతో పకడ్బందీగా నిర్వహించాలని, పోలింగ్ జరిగే పోలింగ్ స్టేషన్ లు భౌతిక పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయి, గతంలో భారతదేశ ఎన్నికల కమీషనర్ టిఎన్ శేషన్ ఆధ్వర్యంలో ఓటరు గుర్తింపు కార్డులు వచ్చాయని, 1989 లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి అమల్లోకి వచ్చిందని, ఆగస్టు 1న ఓటర్ డ్రాఫ్ట్ కాపీ విడుదల అవుతుందని, అక్టోబర్ ఒకటి 2023 వరకు 18 సంవత్సరములు నిండిన ప్రతి వ్యక్తి ఓటర్ నమోదు చేసుకోవచ్చని అన్నారు. సెప్టెంబర్ 19న ఓటర్ లిస్ట్ పబ్లిష్ అవుతుందని ఓటు హక్కు రాని వారిని ఆలోపు అదే విధంగా మార్పులు, చేర్పులు చేయవచ్చని, బిఎల్ఓ యాప్ గురించి అలాగే ఓటు హక్కు కలిగిన వారు ఎక్కడెక్కడ ఓటు హక్కు వినియోగించుకోవాలో శిక్షణ ఇచ్చారు. తహశీల్దార్ కె. రమేష్, ఎంఈవో రాజయ్య, మాస్టర్ ట్రేనర్స్ సుదర్శన్, శ్రీనివాస్, రాజేందర్, శశికాంత్ రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ అనిల్, ఆర్ఐ లు రాజేందర్, నర్సింగరావు, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, బిఎల్ఓలు, బిఎల్ఓ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



## ఆర్ట్ పెయింటింగ్ గీసీ హరీష్ రావు కు బహుకరించిన ప్రముఖ చిత్రకారుడు అంబాల ప్రభాకర్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన స్వర్గీయ మాజీ రాజ్యసభ సభ్యులు వొడితల రాజేశ్వర్ రావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కు జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు అంబాల ప్రభాకర్ అంతులేని అభిమానంతో వేసిన ఫోటో పెయింటింగ్ ను సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవరణలో జరిగిన సభలో బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమ సాధన కోసం కేసీఆర్ తో అడుగులో అడుగు వేస్తూ స్వరాష్ట్ర సాధన కోసం అహర్నిశలు నీతి నిజాయితీ పద్ధతులతో పనిచేస్తూ నేటి వరకు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడు హరీష్ రావు అని అన్నారు. మంత్రి మీద ఉన్న ప్రేమతో తమ ఫోటోలు పెయింటింగ్ లో గీసి అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా బెస్ట్ అవలైబుల్ స్కూల్స్‌లో ప్రవేశాలకు సీట్ల కేటాయింపు పూర్తి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో బెస్ట్ అవలైబుల్ స్కూల్స్ లో ప్రవేశాల కోసం సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిన పారదర్శకంగా పూర్తి చేశామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ప్రవేశాలకు సీట్ల కేటాయింపు ప్రక్రియను సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో దరఖాస్తు దారుల సమక్షంలో లాటరీ పద్ధతిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక ఎంపిక చేశారు. స్కూల్స్ లో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానించి, దరఖాస్తుల సమోంలో లాటరీ పద్ధతిన పారదర్శకంగా సీట్ల కేటాయింపు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎసీ ్ర సంక్షేమాధికారి నాగలైశ్వర్, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, టిఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ జిల్లా సమన్వయ అధికారి ఎం.మంజూల, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాయి రామ్ నాయక్, సూర వెంకటేశం, ఎస్సీ సంఘ ప్రతినిధి కొంకటి లింగమూర్తి, ఎఎస్‌డబ్ల్యూఓ విజయపాల్ రెడ్డి, సూపరింటెండెంట్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జివి.శ్యాంప్రసాద్ లాల్ సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు



అదనపు కలెక్టర్ మొక్క అందజేశారు.

# మానకొండూర్‌లో ఘనంగా రాష్ట్ర మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

- పాల్గొన్న ఎమ్మెల్యే రసమయి

**మానకొండూర్, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ నేత, బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేల, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షిస్తూ, కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పల్లెమీద బస్టాండ్ వద్ద కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు టపాసులు పేల్చి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మండల నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, పిట్టల మధు, శ్యాంసోన్, రామంచ గోపాల్‌రెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, నల్ల గోవిందరెడ్డి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, రామాంజనేయులు, పాడల సతీష్‌గౌడ్, కొత్తూరు జగన్‌గౌడ్, గుర్రం కిరణ్‌గౌడ్, ఎడ్ల సతీష్, కడారి



ప్రభాకర్, బొల్లం శ్రీనివాస్, రమేష్, రుద్రారం శ్రీనివాస్, ఎలగందుల సుదర్శన్, బోట్ల కిషన్, గోపు శ్రీనివాస్‌రెడ్డి, మునిగల్ల ప్రవీణ్, రమాగిరి ఆంజనేయులు, పురం అనిల్, మల్లగల్ల నగేష్, ఆంజనేయులు, రఘు, పండి సందీప్, అనిల్, మండల నాయకులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్ల సముచిత స్థానంకై గుర్తింపు కార్డులు

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సమాజంలో ట్రాన్స్ జెండర్ల సముచిత స్థానం కల్పించేందుకు గుర్తింపు కార్డులు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో 20 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులను అదనపు కలెక్టర్‌తో కలిసి,కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లకు సమాజంలో గుర్తింపు కల్పించడానికి ఐడెంటిటి కార్డులను జారీ చేయడం,ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చట్ట ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో వారికి ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని అన్నారు.అదే విధంగా వారికి ఓటు హక్కు కల్పించడానికి ఎన్నికల కమీషన్‌కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని,జిల్లాలోని 18 ఏళ్ల నిండిన ట్రాన్స్ జెండర్స్ కు ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని,ఇప్పటికీ 17 మంది పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.స్వచ్ఛంద సంస్థల సహకారంతో,అదికారుల పర్యవేక్షణలో ట్రాన్స్ జెండర్లు,సెక్స్ వర్కర్స్ పేర్లను నమోదు చేయడం,ప్లాగింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు.రానున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా ముందస్తు ఎన్నికల విధులను జిల్లా యంత్రాంగం చేపడుతున్నారని,అధికారులుకు కేటాయించబడిన విధులను





నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 5 ప్రత్యేక వాహనాల ద్వారా ప్రజలకు ఎలక్ట్రానిక్ యంత్రాల వినియోగంపై శిక్షణ,అవగాహన కల్పించే విధంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్, ఆర్డీవోలు, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే సిఎం కేసీఆర్‌ది అత్యంత అవినీతి పాలన

- రాబోయే ఎన్నికల్లో కల్వకుంట్ల కుటుంబ పాలనకు చరమ గీతం

- మాజీ శాసన సభ్యుడు కటకం మృత్యుంజయ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** దేశంలోనే సిఎం కెసిఆర్‌ది అత్యంత అవినీతి పాలనని మాజీ శాసన సభ్యుడు, బిజెపి రాష్ట్ర నాయకులు కటకం మృత్యుంజయ అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి పిలుపు మేరకు ఇళ్లు లేని ప్రతి పేదోడికి ఇళ్లు ఇవ్వాలని ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గల ధర్నా చౌక్‌లో బిజెపి నాయకులు మహాధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇళ్లు లేని ప్రతి పేదోడికి డబుల్ బెడ్ రూం ఇస్తామని ఆశ చూపి వంచించాడని, అలాగే దగా, మోసం వీటికి పర్యాయపదమే కెసిఆర్ అని, తెలంగాణ పేదల సొంతింటి కలను, ఆశలను, తన అధికార పీఠానికి మెట్లుగా వాడుకున్న స్వార్థ పరుడు కెసిఆర్ అని అన్నారు. పేదవాడికి సొంత ఇళ్లు ఓ కళ, ఓ ఆశ అని, పక్కా ఇళ్లు కట్టుకోవాలని, అందుకోసం అహర్నిషలు, తపన పడుతూ, పగలనకా, రాత్రనకా శ్రమిస్తూ ఉంటాడని, అలాంటి పేద వాడికి ఆశను కెసిఆర్ తన అధికార పీఠానికి మెట్లుగా వాడుకున్నాడని, రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తామంటూ డబుల్ బెడ్ రూం పథకాన్ని ఎన్నికల హామీగా ప్రకటించారని, ఒక పద్ధతి ప్రకారం మోసానికి, కుట్రకు తెరలేపారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక్క పెంకుటిల్లు కూడా లేకుండా చేస్తామని, అందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని, అందమైన అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన కెసిఆర్‌పై పోరాటానికి సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల సాధన కోసం సమరం సాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. అబద్ధాఆనికి, అహంకారానికి, మోసానికి, దగాకు, కుట్రకు





ప్యాంటు షర్టు వేస్తే ఆ రూపమే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని, రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాదిరిగా మోడల్ హౌస్ నిర్మించి, ఈ విధంగానే ఇళ్లు నిర్మిస్తామంటూ వ్యాపారం చేసినట్లే, కెసిఆర్ కూడా ఎర్రవల్లి ఇండ్లు చూపించి రాష్ట్రంలో ఓట్ల వ్యాపారం సాగించారని అన్నారు. రూ.20వేల కోట్లతో మూడె లక్షల పైగా ఇండ్లు నిర్మిస్తామని ప్రకటించారని, కేంద్ర ప్రభుత్వం 2016లో రాష్ట్రానికి 2.91 లక్షల ఇండ్లు కేటాయించి, రూ.1311.49 కోట్లు ఇవ్వడమే కాకుండా రూ.8624.76 కోట్ల రుణాన్ని కూడా సమకూర్చిందని, అయినా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం 20వేల ఇండ్లు కూడా లబ్ధిదారులకు ఇవ్వలేదని అన్నారు. సొంతింటి కోసం ఉద్యమిద్దామని, దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వంగా మారిన కెసిఆర్‌పై యుద్ధానికి సిద్ధమవుతామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వకుండా వెన్ను పోటు పొడిచిన ఈ కల్వకుంట్ల కుటుంబ పాలనకు చరమ గీతంపాడేందుకు కమలం జెండా ఎత్తి పోరుబాటన సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు, వడ్డెపల్లి రామచంద్రం, గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు సొమారపు లావణ్య, పార్లమెంట్ కన్వీనర్ మల్లికార్జున్, జిల్లా ఇన్‌ఛార్జి రావుల రాంనాథ్, పెద్దపల్లి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, తంగెడ రాజేశ్వర్ రావు, పోల్సాని సంపత్ రావు, కన్వీనర్లు పిడుగు క్రిష్ణ, నాంపల్లి రమేష్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ రాజం మహంత కృష్ణ, మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్, కూకట్ల నాగరాజు, శ్రీనివాస్, కోదాడ రామన్ రావు, సంపత్, రాజన్న పటేల్, ఓజ్ల తిరుపతి, బూడిద తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉషణ, అన్వేష్, శివ, రాహుల్, రాకేష్, ముంజ రాజేంద్ర ప్రసాద్, సాయి చరణ్, అంజి, జయశంకర్ తదితరులున్నారు.

# కరీంనగర్ వార్త

## జీపీ కార్మికుల సమ్మెకు సీఐటీయు మద్దతు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండల జీపీ కార్మికులు చేపడుతున్న సమ్మెకు సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ముకుందరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్ సోమవారం మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులు 19రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోపోవడం సిగ్గుచేటన్నారు. జీపీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జిపి కార్మికుల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి అంజయ్య, శ్రీనివాస్, రమేష్, అంజన్‌కుమార్, రాజ్‌కుమార్, సంపత్, మహేందర్, శ్రీనివాస్, శ్రీధర్, అరవింద్, హనుమంత్, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

## దేశంలోనే ఐటి రంగంలో నెంబర్ వన్‌గా తెలంగాణను నిలిపిన ఘనత మంత్రి కెటిఆర్‌దే

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి - ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** దేశంలోనే ఐటి రంగంలో నెంబర్ వన్‌గా తెలంగాణను నిలిపిన ఘనత బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్‌దేనని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల బ్లడ్ బ్యాంక్‌లో మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా 47 మంది వీధి వ్యాపారులకు ఎమ్మెల్యే గొడుగులను పంపిణీ చేశారు. మున్సిపల్‌లో 47 మంది మెప్మా సిబ్బందికి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి రైన్ కోట్స్ అందించి, అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 47 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడారు. ఒకవైపు పార్టీ శ్రేణుల ముందుకు తీసుకు పోతూ మరో వైపు మంత్రిగా తన శాఖలలో అనేక మార్పులు తెస్తూ అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. మంత్రి కెటిఆర్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నతమైన పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, బిఆర్ఎస్‌వి జిల్లా కో ఆర్డినేటర్, మార్కెట్ చైర్మన్, పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సెలర్లు, వార్డు అధ్యక్షులు, మున్సిపల్ మార్కెట్ డైరెక్టర్లు, కో ఆప్షన్‌లు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హుజురాబాద్ డివిజన్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..

**తెలంగాణ రాథసారథి రామన్న**
**- మున్సిపల్ చైర్మన్**
**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను సోమ వారం జమ్మికుంట, హుజురాబాద్, కమా లాపూర్, ఇల ందకుంట, వీణవంక మండలాల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. హుజురాబాద్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక జన్మదిన వేడుకల కార్యక్రమంలో 25కిలోల కేకు కట్ చేసి, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు తినిపించారు. రెండు వేల మంది విద్యార్థులతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కళాశాల మైదాన ప్రాంగణంలో ఏకకాలంలో రెండు వేల మొక్కలను కేటీఆర్ జన్మదినం సందర్భంగా నాటి నీళ్ల పోసారు.

ఈ సందర్భంగా చైర్మన్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి తారక రామారావు రాష్ట్ర అభివృద్ధిలో దిక్సూచిలాగా పనిచేస్తున్నారన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి ఆయన సంపూర్ణంగా చేయూత నిస్తున్నాడని, పట్టణ అభివృద్ధికి ఇప్పటికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తున్నారని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్ పాలన మరింత ముందుకు సాగనుందని రాజేశ్వర్‌రావు అన్నారు. రాబోయే కాలానికి, రాష్ట్రానికి కాబోయే రథసారథి కల్వకుంట్ల తారకరామారావేనని రాజేశ్వర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కెడిసిసి బ్యాంకు ఉపాధ్యక్షులు పింగిలి రమేష్ మాట్లాడుతూ రానున్న భవిష్యత్‌కు ఒక విజన్‌తో ముందుకు సాగుతున్న వ్యక్తి కేటి రామారావు అని, హుజురాబాద్ నియోజకవర్గాన్ని ఆయన ఆధ్వర్యంలో రేపు రానున్న రోజుల్లో ఒక సిరిసిల్ల, ఒక సిద్ధిపేట, ఒక గజ్వేల్ నియోజకవర్గాల మాదిరిగా హుజురాబాద్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడానికి కేటిఆర్ దృఢ సంకల్పంతో ఉన్నాడని, ఆయన నాయకత్వం ఈ రాష్ట్రానికి అవసరమని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, ఎంపిపి ఇరుముల్ల రాణి, జెడ్పిటిసి బక్కారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, 30 మంది వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు సదానందం, రవిప్రకాష్, సుధా కర్‌లతో పాటు మున్సిపల్ సిబ్బంది, ఉపాధ్యా యులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థినీ, విద్యా ర్థులు పలువురు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చెట్లు నాటి భారీ కేక్ కట్ చేసి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.... తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన నిత్య కృషివలుడు మంత్రి కేటీఆర్ అని, ఆయన నిండు నూరేళ్ళు అష్టఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, 22వ వార్డు అధ్యక్షుడు మంద రాజేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుల్లి మొగిళి, మొలుగూరి మొగిలయ్య, ఆరెపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**-బిఆర్ఎస్ యూత్ నాయకుల ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు**

జమ్మికుంట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు చిన్నాల శ్రీకాంత్, దేవునూరి వినయ్ ఆధ్వర్యంలో



స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ సాధించినప్పటి నుండి తెలంగాణ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించినటువంటి కేటీఆర్ కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో యూత్ నాయకులు దముక వినిత్, రంజీత్, రమణ, రక్షిత్, శ్యాం, రాజేష్, అన్నపూర్ణ, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 19వ రోజుకు చేరుకున్న గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసి గా ఏర్పడి చేస్తున్న సమ్మె సోమవారానికి 19 రోజులకు చేరుకుంది. కనీస వేతనం రూ. 19500 చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలని తదితర డిమాండ్లతో సమ్మె చేయడం జరుగుతుందని తదితర డిమాండ్లతో సమ్మె చేయడం జరుగుతుందని పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను సమ్మె విరమించే ప్రసక్తి లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవీందర్ రావు, సంతోష్, తిరుపతి, మధుకర్, సంజీవ్, సమ్మయ్య, సంపత్, సదయ్య, ఉమా, మానస, వనిత, హలీమా లతో పాటు జిపి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మారిన పాఠశాలల పని వేళలు

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

రాష్ట్రంలో పాఠశాలల పని వేళలను మార్చారు. నేటి నుంచి ఈ మారిన పని వేళలు అమలులోకి రానున్నాయి. ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పని చేయనున్నాయి. అలాగే ప్రాథమికోన్నత పాఠశాలలు ఉదయం 9.30గంటల నుంచి సాయంత్రం 4.45 నిమిషాల వరకు కొనసాగనున్నాయి. ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30గంటల నుంచి సాయంత్రం 4.45 నిమిషాల వరకు ఇప్పుడున్న సమయం తగ్గట్లు పని చేయనున్నాయి.

## మహిళా సంఘాల ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలంలో గ్రామ గ్రామాన వాడ వాడలా పండుగ వాతావరణంలో ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో అంబేద్కర్ కాలనీలో గుల్లి పూలమ్మ మహిళా సంఘాల ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్ హజరై కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు అంబేద్కర్ కాలనీలో మహిళలందరం జరుపుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుల్లి లక్ష్మి, ఇల్లందుల కృప, గుల్లి భాగ్యమ్మ, వడ్లూరి సమ్మక్క, గుల్లి లక్ష్మి, గుల్లి సుగుణమ్మ, మొలుగూరి ప్రమీల తో పాటు మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## మల్యాలలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**మల్యాల, ప్రభాత వార్త:**

పంచాయతీరాజ్ ఐటి మంత్రి కేటీఆర్ జన్మదినోత్సవాన్ని సోమవారం మల్యాల మండలం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో మంత్రి కేటీఆర్ బర్త్ డే కేక్ ను కత్తిరించి అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, మధుసూదన్ రావు, సాగర్ రావు, నాయకులు ఎడపల్లి అశోక్, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు ఆసం శివ, ముత్యంపేట టిఆర్ఎస్ నాయకులు గుర్రం మల్లేశం, అంజయ్య, కొండగట్టు ధర్మకర్తల మండలి సభ్యులు జున్ను సురేందర్ తో పాటు పాల్గొన్నారు.

## విఆర్ఏ లకు పే స్కేల్ అమలు చేసిన కేసీఆర్ కు పాలాభిషేకం

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో విఆర్ఏ ల మండల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు విఆర్ఏలు మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ విఆర్ఏలకు పే స్కేల్ జీవోను జారీ చేసిన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు వేలిపాని మహేష్, ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి రాజు, ఎండి అన్వర్, పోతుల స్వామి, రాపల్లి శ్రీనివాస్, సురేందర్, శ్రీనివాస్, రవి కుమార్, భాస్కర్, తదితర విఆర్ఏలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం

**శంకరపట్నం, ప్రభాత వార్త:**



గ్రామ పంచా యతీ ఉద్యోగుల న్యాయమైన సమస్య లను రాష్ట్ర ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్తామని శంకర పట్నం మండలం జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీ కార్మికులకు హామీ ఇచ్చారు. సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామపంచాయతీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె దీక్ష శిబిరాన్ని జడ్పిటిసి, మండల సర్పంచ్, ఎంపిటిసిలతో కలిసి సందర్శించి మాట్లాడారు. గ్రామపంచాయతీ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల కోసం చేపట్టిన సమ్మెతో గ్రామాల్లో పారిశుద్ధ్యం కుంటుపడే ప్రమాదం ఉందని, అసలే వర్షాకాలం ప్రారంభమైందని, గ్రామపంచాయతీ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను ఎమ్మెల్యే రసమయి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు సంజీవ రెడ్డి, మండల అధ్యక్షుడు మహిపాల్, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ అధ్యక్షున్ని సన్మానం చేసిన జడ్పిటిసి

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పూలవేణి బిక్షపతి ముదిరాజ్ శంకరపట్నం మండల జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు సోమవారం ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. నూతన అధ్యక్షుడు బిక్షపతి, మాజీ అధ్యక్షుడు కీసర సంపత్‌ను శాలువాలతో సన్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యువతకు ఆదర్శం మంత్రి కెటిఆర్

**- బిఆర్ఎస్ రామగుండం ఎమ్మెల్యే టికెట్ ఆశావాహులు**
**- ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ యువతకు ఆదర్శంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ నిలుస్తున్నారని బిఆర్ఎస్ రామగుండం ఆశావాహులు టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, జడ్పిటిసి కందుల సంధ్యారాణి, మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, కేశోరాం గుర్తింపు సంఘం అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. మంత్రి కెటిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక లక్ష్మినగర్ రీగల్ షూ మార్ట్ వద్ద గల వీరాంజనేయ హమాలీ సంఘం కార్యాలయంలో ఈ వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్‌చేసి పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి కెటిఆర్ ఐటి రంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతున్నారని అన్నారు. దేశంలోనే మొదటి స్థానంలో ఐటి రంగంలో తెలంగాణను నిలుపుతూ అహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన కోసం 24గంటలు మంత్రి కెటిఆర్ కష్ట పడుతున్నారని తెలన్నారు. రాష్ట్రం ఏర్పాటు ప్రారంభంలో నిరుద్యోగంతో తల్లడిల్లుతున్న ఇక్కడి యువత కోసం దేశ, విదేశాలు తిరిగి ఇండ్రస్టీస్‌కు తెలంగాణకు తీసుకు వచ్చి అనేక



పరిశ్రమలను స్థాపింపజేసి ఉద్యోగాలు కల్పించారని అన్నారు. మంత్రి కెటిఆర్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయ హమాలీ సంఘం నాయకులు కొమ్ము కుమారస్వామి, వడ్డెపల్లి మహేందర్, పున్నం కిషన్, తన్నూరు శ్రీనివాస్, మల్లెత్తుల లక్ష్మణ్, బలిగే రమేష్, ముష్కె రవి, పులిగోరు నర్సయ్య తదితరులున్నారు.




## ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణకు కెటిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వైస్ ఎంపిపి అబ్రహం, సర్పంచ్‌లు దుమ్ము అంజయ్య, లక్ష్మినారాయణ, చిలుక అంజిబాబు, లింగంపల్లి కరుణాకర్, మ్యాకల పర్శ రాములు, నాయకులు బైరగోని రమేష్, పత్తిపాక వెంకటేష్, నగేష్, కొమ్ము రమేష్, గబ్బర్ సింగ్, స్వామి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్య అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

చందుర్తి, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బిఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. మంత్రి కెటిఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సిఎస్ఆర్ సంస్థల సహకారంతో సోమవారం 70 డ్యూయేల్ డెస్క్ బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో నాణ్య మైన విద్య లభిస్తుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఇంటర్మీ డియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తామని అన్నారు. కళాశాలలో తనవంతుగా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. విద్యార్థుల చదువుల కోసం అండగా నిలబడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చిలుక అంజిబాబు, లింగంపల్లి కరుణాకర్, మ్యాకల పర్శ రాములు, రాపెల్లి గంగాధర్, నాయకులు అంబిరి నరేష్, బొడిగె శ్రీనివాస్, శేఖర్, మహేష్, శ్రీధర్, భగవాన్, అధ్యాపకులు కృపాకర్, రమేష్, తిరుపతి, కుమార్, మోహన్, సుమలత, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 28న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు

**- జడ్పి సీఈవో శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 28న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జడ్పి సిఈవో శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జులై 28న ఉదయం 10.30గంటల నుంచి ఒంటి గంట వరకు 3, 5, 6వ స్థాయి కమిటీల సమావేశం సంబంధిత స్థాయి సంఘం అధ్యక్షుల అధ్యక్షతన, అలాగే మధ్యాహ్నం 1.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అధ్యక్షతన 1, 2, 4, 7వ స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించనున్నట్లు, ఈ సమావేశాలకు గౌరవ సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాలని కోరారు. సమావేవానికి సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

## నిరుపేదలకు అర్ష ఫౌండేషన్ అన్నదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని బస్టాండ్ వద్ద అర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహకులు బూడిద హర్ష నిరుపేదలకు సోమవారం అన్నదానం నిర్వహించారు. మంత్రి కెటిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్య క్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథులుగా రామగుండం బిఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ ఆశావాహులు టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, జడ్పిటిసి కందుల సంధ్యారాణి, మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, కేశోరాం గుర్తింపు సంఘం అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి హాజరై అన్నదానం ప్రారంభించారు. అర్ష ఫౌండేషన్ ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలను చేపట్టాలని, వారి సేవలను కొనియాడారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను కలిసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికు లకు కావాల్సిన రైన్ కోట్స్, షూస్, హ్యాండ్ గ్లౌసులు, డ్రెస్సులు ఇవ్వాలని అధికారులను కోరారు. ఆయన వెంట కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంజా శ్రీనివాస్, 45వ డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి నారాయణ, బెజ్జల ఎల్లయ్య తదితరులున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలి

చందుర్తి, ప్రభాతవార్త.



ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పిఆర్‌టియు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ అన్నారు. పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు సోమవారం చందుర్తి మండలం సనుగుల ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు 2023 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ పిఆర్‌సి గడువు 2023న ముగుస్తుండగా, మధ్యంతర భృతి, ఐఆర్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, చందుర్తి మండల అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్ చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోవర్ధన్, మండల అసోసియేట్ అధ్యక్షులు లింగయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మారం హన్మండ్లు, ప్రధానోపాధ్యాయులు ద్యావ మల్లారెడ్డి, ఉపాధ్యాయులు సదానందం, తిరుపతి రెడ్డి, కవిత, శోభ, శ్రీలత, సౌజన్య, సునీత తదితరులున్నారు.

## చిత సంతాన సాఫల్య శిబిరాన్ని వినియోగించుకోండి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండల కేంద్రంలోని పీపుల్స్ ఆసుపత్రిలో డాక్టర్ చింతోజు శంకర్ ఆధ్వర్యంలో ఈవిఐవిఎఫ్ డాక్టర్ ఐశ్వర్య నూపూర్ హైదరాబాద్ వారు ఉచిత సంతాన సాఫల్య శిబిరాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ ఉచిత వైద్య శిబిరంలో సంతానం లేని వారితోపాటు రెండవ సంతానం కోసం ఎదురు చూస్తున్న దంపతులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో రిజిస్ట్రేషన్, కన్సల్టేషన్, సిమెన్ ఎనాలిసిస్, ఉచిత త్రిడి స్కానింగ్, వైరల్ మార్కు పరీక్షలు ఉచితంగా చేయబడుతాయని నిర్వహకులు తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు 8374849234, 9392944482 నెంబర్లలో సంప్రదించాలని, ముస్తాబాద్ మండల ప్రజలతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత సంతాన సాఫ్యల శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

ముత్తారం, ప్రభాతవార్త.

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని మండల వైద్య సిబ్బంది సూచనలు చేశారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో ఇటీవల డెంగ్యూ మరణం నమోదు కాగా, వైద్య సిబ్బంది అప్రమత్తం అయ్యారు. ఈ మేరకు సోమవారం డెంగ్యూ వ్యాధితో మృతి చెందిన అక్కల రజిత ఇంటి పరిసరాలను వైద్య సిబ్బంది శానిటేషన్ పనులు చేయించారు. గుంతల్లో ఉన్న నీటిని తొలగించి, బావుల్లో క్లోరినేషన్, ఇంటి చుట్టూ బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. కూలర్లు, ఇతర వాటిల్లో నిల్వ ఉన్న నీటిని తొలగింపజేశారు. మృతురాలి వీధిలో దోమల మందు స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా హెచ్ఇఓ నర్సింహ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు త్వరగా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, ఎవ్వరూ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి లావణ్య, బ్రీడింగ్ అనిల్, ఎఎన్‌ఎంలు ఎం.శృతి, దుర్గ, ఆశాలు సరిత, జయ తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలోని శ్రీమల్ల దేవేందర్ రావు తల్లి, ఎర్రం మల్లయ్య, సలాకుల పోచమ్మ మరణించగా, వారి కుటుంబాలను కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ సోమవారం పరామర్శించారు.వారి వెంట ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, గ్రామ వాఖ అధ్యక్షులు అనుము సమ్మయ్య, మాజీ సర్పంచ్ రాపల్లి రామన్న, నాయకులు గాదం శ్రీనివాస్, అలగం సంపత్, చల్ల సది, పార్నంది శ్రీను, రాపల్లి దేవేందర్ తదితరులున్నారు.

# పైలెట్ శిక్షణ కోసం వేల్పుల నవ్యకు అందుతున్న దాతల ఆర్థిక సహాయం

**- యాభైవేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**- వార్త స్పందనకు వందనం**

గంగాధర ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన వేల్పుల నవ్య చదువులో అద్భుత ప్రతిభ కనబరుచుతూ పైలెట్ శిక్షణకు ఎన్నికైంది. ఫ్లయింగ్ శిక్షణ కోసం ప్రభుత్వం 36 లక్షల స్కాలర్‌షిప్ అందజేస్తుండగా, గ్రౌండ్ శిక్షణ కోసం మూడు లక్షలు నవ్య భరించల్సి ఉటుంది. నిరుపేద కుటుంబం కావడంతో ఖర్చులు భరించే స్తోమత లేకపోవడంతో పైలేట్ శిక్షణ కోసం పేదింటి బిడ్డ కల సహాకారం అయ్యేనా... అనే వార్త వార్త పత్రికలో ప్రచురితమైంది. సామాజిక మాధ్యమాల్లో నవ్య గురించి వచ్చిన వార్తలను చూసి చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ స్పందించారు. రాష్ట్ర ఐటిపురపాలక శాఖమంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తన జన్మదినం సందర్భంగా పేదలకు సహాయం చేయాలని ఇచ్చిన పిలుపు మేరకు నవ్య కుటుంబ సభ్యులను బూర్గుపల్లి లోని తన నివాసానికి అహ్వానించారు. వారితో కలిసి బ్రెక్‌ఫాస్ట్ చేసి కుటుంబ వివరాలు, పైలెట్ శిక్షణకు స్పందించిన వివరాలను అడిగి తెల్సుకున్నారు. కె. తారకరామరావు జన్మదినం సందర్భంగా శిక్షణ కోసం యాభై వేల రూపాయలను అందజేశారు. కాగా ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో అధ్యపకులు నాగరాజు బృందం ద్వారా లక్షకు పైగా అందించగా కొత్త జైపాల్ రెడ్డి ఇరువై ఐదు వేల రూపాయాలు, అన్ని వర్గాల నాయకులు దాతలు విరాళాలు కలుపుకుని రెండు లక్షల రూపాయలకు పైగా అందినట్లు పేర్కొన్నారు. ఇంకా దాతలు ముందుకువచ్చి సహాయం చేస్తే గ్రామీణ బిడ్డ కళ సాకారం అయినట్లేనని గ్రామస్తులు బావిస్తున్నారు.

## ఘనంగా మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఐటి పురపాలక శాఖమంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ నేతలు, సర్పంచ్ వీర్ల సరోజన ప్రభాకర్‌రావు ఆద్వర్యంలో సోమవారం వెలిచాల గ్రామంలోని అనాధ చిన్నారుల ప్రశాంత్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది అనాధ పిల్లలకు పండ్లు బియ్యంతోపాటు నిత్యవసర వస్తువులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలశాఖ అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, కొక్కరకుంట సింగిల్ విండో చైర్మెన్ ఒంటెల మురళికృష్ణారెడ్డి, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్లు దాసరి రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి మార్కొండ కిష్టారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మెన్ చాడ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు బండ అజయ్ రెడ్డి, రైతుబందు జిల్లా సభ్యులు వీర్ల సంజీవరావు, రైతుబందు మండల కో ఆర్డినేటర్ జూపాక కరుణాకర్, రామడుగు సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్‌గౌడ్, మన్నె దర్శన్‌రావు, కలిగేటి లక్ష్మణ్, మాజీ మార్కెట్ చైర్మెన్ గంట్ల వెంకటరెడ్డి, ఎల్కపల్లి లచ్చయ్య, తడగొండ నర్సి ంగ్‌బాబు, వీర్ల రవీందర్‌రావు, మార్కెట్‌డైరెక్టర్లు శనిగరపు అనిల్‌కుమార్, కొడిమ్యాల రాజేశం, బత్తిని తిరుపతి, ఎంపిటిసి వంచ మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ పూదరి వెంకటేష్, నాగుల రాజశేఖర్, సైండ్ల కరుణాకర్,



చంద్రారెడ్డి, ఒంటెల వెంకటరమణరెడ్డి, చంటి జీవన్, జుంకే చంద్రారెడ్డి, ఎడవెల్లి మల్లేశం, యూత్ మండల అద్యక్షులు ఆరెపల్లి ప్రశాంత్, లంక మల్లేశం, ఎస్సీ సెల్ మండల అద్యక్షులు శనిగరపు అర్జున్, పెంటి శంకర్, చంటి శ్రీనివాస్, కొడముంజ లేకరాజు, చిరుత అంజయ్య, వంగ వెంకటరమణ, పిసరి అనిల్, కల్లెపల్లి కుమార్, పూదరి సురేష్, శ్రీకాంత్, కడపల తిరుపతి, సిరిపురం సంజీవ్, శేఖర్, రాజు, రాకేష్, తదితర నాయకులు పాల్గోన్నారు.

## ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మున్సి పాలిటి పరిధిలోని 6వ వార్డు పరిధిలో మున్సిపల్ శాఖ మంత్రి కెటిరామరావు జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా పాల్గోన్న మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ 6వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు ఆద్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ దండె జమున కృష్ణ, వార్డు అద్యక్షులు వడ్లూరి వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి వడ్లూరి శోభన్‌బాబు, పార్టీ పట్టణ ఉపాధ్యాక్షులు అన్నాడి సుధాకర్ రెడ్డి, గుర్రం శ్రీనివాసరెడ్డి, వడ్లూరి శ్రీనివాస్, వార్డు యూత్ అధ్యక్షులు వడ్లూరి జానీ, ఉపాధ్యాక్షులు కుక్కల శ్రీనివాస్, బుర్ర శ్రీకాంత్, కనుకయ్య, నెల్లి రమేష్, తదితరులు పాల్గోన్నారు.

## మున్సిపల్ డిప్యూటీ కమీషనర్‌గా ఆర్.త్రయంబకేశ్వర్ రావు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మున్సిపల్ డిప్యూటీ కమీషనర్‌గా ఆర్.త్రయంబకేశ్వర్ రావు నియమితులయ్యారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన జాయింట్ రిపోర్టును సమర్పించారు. కరీంనగర్ పాలక సంస్థ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆయనను రామగుండం నగర పాలక సంస్థకు బదిలీ చేస్తూ ఈ నెల 15న ఉత్తర్వులు జారీ అయ్యాయి. కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ ఆయనను శనివారం రిలీవ్ చేయడంతో సోమవారం ఆయన రామగుండంలో రిపోర్టు చేశారు. కాగా ఇప్పటి వరకు రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్‌గా పని చేసిన నారాయణ రావు జిహెచ్ఎంసికి బదిలీ అయ్యారు.

## బసంతనగర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన పెద్దపల్లి డిసిపి

పాలకుర్తి, ప్రభాతవార్త.



పాలకుర్తి మండలంలోని బసంతనగర్ పోలీస్ స్టేషన్‌ను పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ సోమవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ముందుగా పరిశీలించిన ఆయన, అనంతరం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బంది విధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాల్లో చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చే వారి పట్ల మర్యాదపూర్వకంగా మెదలాలని, ప్రజల్లో పోలీసులకు నమ్మకం పెంచేలా విధులు నిర్వహించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం తప్పనిసరి అవసరమని అన్నారు. ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే వెంటనే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని, పోలీసులు కూడా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, సిఐ అనిల్‌కుమార్, బసంతనగర్ ఎస్ఐ సులువ వెంకటేష్ ఉన్నారు. డిసిపి రాక సందర్భంగా పోలీస్ స్టేషన్‌ను గత రెండు మూడు రోజుల నుంచే అందంగా తీర్చిదిద్దారు.

## కెసిఆర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త.



కెసిఆర్ కాలనీకి చెందిన అభివృద్ధి కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవీకి నలుగురు పోటీ పడగా గుమ్మడి రవి ప్యానెల్ ఘన విజయం సాధించింది. అధ్యక్షులుగా గుమ్మడి రవి, ఉపాధ్యక్షులు ఆరేపల్లి ఉపేందర్, రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా బాలసాని సతీష్ గౌడ్, కోశాధికారిగా సంతోష్, సంయుక్త కార్యదర్శులుగా వీర శ్రీనివాస్, కాసిపేట శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా రమేష్, సమ్మయ్య, పాపయ్యలు ఎన్నికయ్యారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని ఎన్నికల నిర్వహకులు తెలిపారు.

# చొప్పదండి వార్త



## మణికంఠ ఆలయంలో ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో ఐటిశాఖమంత్రి కల్వకుంట్ల తారకరామరావు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలను విశ్రాంత డిప్యూటి కలెక్టర్ బిఆర్ఎస్ నాయకులు భైరం పద్మయ్య ఆద్వర్యంలో నిర్వహించారు. అనంతరం మద్యాహ్నాం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డి, వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, కౌన్సిలర్లు కొత్తూరి మహేష్, నలుమాచు జ్యోతి రామకృష్ణ, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ యువజన సంఘం మండల అద్యక్షులు గజ్జల లక్ష్మణ్, కొండగట్టు ఆలయ కమిటి డైరెక్టర్ గొల్లపల్లి శ్రవణ్‌కుమార్, పిట్టల సత్యం, గొల్లపల్లి శేఖర్, కాట్నపల్లి సర్పంచ్ లింగంపల్లి లావణ్య, కొనేరుపల్లి సర్పంచ్ తులసమ్మ, తదితరులు పాల్గోన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం లిమిటెడ్ అద్యక్షులు వెల్మ మల్లారెడ్డి రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా పట్టణానికి చెందిన నిరుపేద విద్యార్థికి పొన్నం ప్రవళికకు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం సంఘం తరుఫున అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం తరుఫున ప్రతి సంవత్సరం 13 మంది నిరుపేద విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు ముద్దం మహేష్ గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనందరెడ్డి, కల్లెం లక్ష్మారెడ్డి, నాంపెల్లి మల్లయ్య, బండారి కొమురయ్య, కార్యదర్శి కల్లెం తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు బూస రాములు ఆనారోగ్యంతో మృతి చెందగా కీ.శే. పేరం గంగమ్మ-పెరం బక్కయ్య జ్ఞాపకర్థం వారి కుమారుడు పేరం కిషన్ ఐదువేల ఆర్థిక సహయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి లత రాజేశం, పేరం సురేందర్, ఆవుల రాజయ్య, గసికంటి కుమార్, దీకొండ రమేష్, లచ్చయ్య, తదితరులు పాల్గోన్నారు.

## రామడుగు ఎస్సైగా తోట తిరుపతి బాధ్యతల స్వీకరణ

రామడుగు ప్రభాతవార్త:



మండల సబ్ ఇన్‌స్పెక్టర్‌గా సోమవారం తోట తిరుపతి తన బాద్యతలను పోలీస స్టెషన్ లో స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ పని చేసిన ఎస్సై కొంపల్లి అంజయ్య సిఐగా ప్రమోషన్ రావడంతో బదిలీపై వెళ్లారు. ఈ నేపథ్యంలో ఇల్లందకుంట నుంచి బదిలీపై వచ్చి ఎస్సైగా బాద్యతలు స్వీకరించిన తోట తిరుపతిని పోలీస్ సిబ్బంది బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వాచ్చరించారు. బాదితులు ఎవరైనా నేరుగా వచ్చి వారి సమస్యల పట్ల పిర్యాదు చేయాలన్నారు.

# ముస్లిం డిక్లరేషన్‌లో ఉన్న 22 అంశాలను వెంటనే పరిష్కరించాలి

**వేములవాడ, ప్రభాతవార్త :** ముస్లిం డిక్లరేషన్‌లో ఉన్న 22 అంశాలను వెంటనే పరిష్కరించాలని ముస్లిం సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలో తెలం గాణ రాష్ట్ర ముస్లిం డిక్లరేషన్ సభను ముసిల o జేఏసీ నాయకులు సయ్యద్ రసూల్ ఆధ్వర్యంలో పట్టణంలోని గంగపుత్ర సంఘం హాల్‌లో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొహమ్మద్ అన్సారీ ముస్లిం సామాజిక విశ్లేషకులు, తెలంగాణ ముస్లిం సంఘాల జాక్ రాష్ట్ర కన్వీనర్‌లు సలీం పాషా, స్కై బాబాలు పాల్గొన్నారు. ముందుగా వీరిని ముస్లిం నిర్వహణ కమిటీ సయ్యద్ రసూల్ వారికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముస్లిం డిక్లరేషన్ నాయ కులు మాట్లాడుతూ ముస్లిం డిక్లరేషన్‌లో 22 డిమాండ్స్‌లు ప్రవేశపెట్టామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గత తొమ్మిది సంవత్సరాల నుండి ముస్లింలకు ఇఫ్తార్ ఖావో సబ్ కుచ్ బుల్ జావో అని మభ్య పెడుతున్నారని అన్నారు. ఎన్నికలకు నాలుగు నెలల సమయం ఉండని డిక్లరేషన్‌లో 22 అంశాలు ఉన్నాయని వాటిని వెంటనే నెరవేర్చి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ముస్లింలు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ముస్లింల ఆగ్రహానికి గురవుతారని హెచ్చరించారు. ఎవరైతే అధికారంలోకి రావాలని చూస్తున్నా ప్రతిపక్ష నాయకుల మేనిఫెస్టో ముస్లింలకు సంబంధించి డిక్లరేషన్ అంశాలను పొందుపరచాలని డిమాండ్ చేశారు. ముస్లింల హామీలను ఎవరైతే నెరవేరుస్తారో వారికి మా పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముసిల o ల సంఘాల జాక్ రాష్ట్ర కోఆర్డినేటర్ పర్వేజ , సీనియర్ జర్నలిస్టు సయ్యద్ పాషా, అబ్దుల్ మాజిద్, సిరిసిల్ల పట్టణ మాజీ అధ్యక్షులు అబ్దుల్ సత్తార్, వేములవాడ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అక్రం, షేక్ సర్వర్ అలీ, షేక్ ఇమామ్, సర్వర్ పాషా, బషీర్, షేక్ యూసుఫ్, అబ్దుల్ కరీం, నిర్వహణ కమిటీ అధ్యక్షులు పట్టణ ముస్లిం మత పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పుట్టినరోజు సందర్భంగా 47 కేజీల కేక్ కటింగ్

- పెద్దూరు తిరుపతి ఆధ్వర్యంలో అన్నదానం
- అన్నదానాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలో మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ సీనియర్ నేత పెద్దూరు తిరుపతి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 47 కేజీల భారీ కేక్‌ను జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ప్రజాప్రతినిధులు, నేతలు కట్ చేశారు. అనంతరం మార్కండేయ దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ బర్త్‌డే సందర్భంగా 47 కేజీల భారీ కేక్‌ను అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తిరుపతిని అభినందించారు. సిరిసిల్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న



మంత్రి కేటీఆర్‌కు ప్రతిఒక్కరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూర్మాని రామలింగారెడ్డి, బొల్లి రామ్మోహన , ప్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరు భాస్కర్, మాజీ ఏఎంసి చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేణు గోపాలరావు, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరు తిరుపతి, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు అవధూత మహేందర్, సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే గుణాత్మక మార్పుకు కృషిచేస్తున్న మంత్రి కేటిఆర్

- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు
- ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త :** దేశంలోనే గుణాత్మక మార్పుకు మంత్రి కేటిఆర్ కృషిచేస్తున్నారని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ పట్టణంలో మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత రాజన్న ఆలయంలో కోడెమొక్కు చెల్లించి దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాజన్న ఆలయం ముందు 48 కిలోల కేక్ కట్‌చేసి 48 కొబ్బరికాయలు కొట్టి బైపాస్ రోడ్డు పక్కన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాతీర్థపు మాధవి రాజు, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపిపిలు బూర వజ్రమ్మ, గంగం



స్వరూప, చైర్గోని లావణ్య, చంద్రయ్యగౌడ్, జడ్పీటీసీలు గట్ల మీనయ్య, మ్యాకల రవి, నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సెస్ డైరెక్టర్‌లు నామాల ఉమ, ఆకుల దేవరాజం, ఆకుల గంగారాం, రేగులపాటి చరణ్‌రావు, ప్యాక్స్ చైర్మన్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :** సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత, జనహృదయ నేత



మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తంగళపల్లి మండల కేంద్రం లోని మార్కండేయ దేవాలయంలో బిఆర్ఎస్ నేతలు, ప్రజా ప్రతినిధులు పూజలు చేసి మండేపల్లిలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పడగల మానస మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మంత్రి కేటిఆర్ సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉండడం మన అదృష్టమని అన్నారు. వేల కోట్ల రూపాయలతో సిరిసిల్లను అభివృద్ధిలో అగ్ర భాగాన నిలిపిన గొప్ప వ్యక్తి కేటిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూర్మాని రామలింగారెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరు భాస్కర్, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు అవధూత మహేందర్, సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ మన్నాన్

**వేములవాడ, ప్రభాతవార్త :** కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా (కాయ్) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ నియమితులయ్యారు. ఆదివారం



కరీంనగర్ పట్టణంలో రాష్ట్ర కరాటే అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇ.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌లు అబ్దుల్ మన్నాన్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మన్నాన్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్, చైర్మన్ వసంత్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కరాటే క్రీడాకారుల అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తానని మన్నాన్ తెలిపారు. అనంతరం నూతనంగా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన మన్నాన్‌కు బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు, రాష్ట్ర కరాటే అసోసియేషన్ కన్వీనర్, చైర్మన్ చల్ల హరిశంకర్, వసంత్ కుమార్, రాజన్న సిరిసిల్ల కరాటే అసోసియేషన్ అధ్యక్షులు కొండ దేవయ్య, ఒలంపిక్ సంఘం కరీంనగర్ ప్రధాన కార్యదర్శి జనార్దన్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సురభి వేణుగోపాల్, గౌర రాజిరెడ్డి, మొండయ్యలు అభినందించారు.

# వేములవాడ వార్త



## ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల ఎస్ఐగా వి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా వచ్చి కలవాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల విషయంలో అందరూ సహకరించాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో సేవలు అందిస్తామని తెలిపారు.

## రోడ్డుపై గ్రామపంచాయతీ కార్మికుల వంటావార్పు

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



గత 19 రోజులుగా చేస్తున్న సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం నాడు రోడ్డుపై వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సమ్మెకు సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ పిఆర్సీ ప్రకారం 19600 జీతం ఇవ్వడంతో పాటు మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 51 జీవోను సవరించి పిఎస్ ఈఎస్ఐ ప్రమాద భీమా 10 లక్షలు ఇవ్వాలన్నారు. గ్రా డ్యూటీ గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ఆదివారం పండుగ సెలవులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు దుండ్రపల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి సందెల మహేష్, బెజగం రాజశేఖర్, మానువాడ పరమేష్, వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు మల్లారం గంగరాజు, ప్రధాన కార్యదర్శి అచ్చ కాంతయ్య, సింగారం రాజు, చంద్రగిరి లక్ష్మి, వంకాయల లక్ష్మి, రేణుక, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## మంత్రి జన్మదిన వేడుకలు...

- మరోసారి చర్చల్లో అధికార పార్టీ అభ్యర్థులు...
- ముగ్గురి చుట్టూ ముడిపడని బంధాలు...
- పట్టణంలో భారీ కటౌట్లు...

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలు వేములవాడ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. గ్రామ గ్రామాన సర్పంచులు, ఆయన అభిమానులు కేటిఆర్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో ఆ ముగ్గురు నేతల ఆధ్వర్యంలో కేటిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా చర్చనీయాంశంగా జరిగాయి. అయితే అధికార పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలను అయోమయంలో పడేసి అందరికీ భోజన వసతులు ఏర్పాటు చేయడం జరిగింది. ఓ పక్క పట్టణంలో మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలు జనాల్లో కనూ ఫ్యూజన్ నింపిన అభ్యర్థులకు సవాల్‌గా మారిందని ఆ పార్టీ నేతలు అంటున్నారు.

## కేటిఆర్ జన్మదినం సందర్భంగా మహా అన్నదానం

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలు సిరిసిల్ల పట్టణంలోని 34వ వార్డులో ఘనంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా ముందుగా కేక్ కట్‌చేసి కేటిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అంతా అవినీతే

## రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న సిఎం కెసిఆర్

## కేంద్రం ఇళ్ల నిర్మాణానికి ఇచ్చిన రూ.30 వేల కోట్లు

*జగిత్యాల బ్యూరో/ప్రభాతవార్త :*

9 ఏండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అంతా అవినీతిమయమని రాష్ట్రంలో ఇప్పటికీ ఒక్కరికైనా సక్రమంగా డబుల్ బెడ్‌రూం ఇవ్వలేని ప్రభుత్వానికి ప్రజలు త్వరలో తగిన గుణపాఠం చెబుతారని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ బిఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్ చౌరస్తాలో సోమవారం బిజెపి జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జగిత్యాలలోని టిఆర్‌లో నిర్మించిన 4,500 డబుల్ బెడ్ రూం ఇళ్లను త్వరగా లబ్ధిదారులకు అందజేయాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి టిఆర్ఎస్ ప్రభుత్వ తొమ్మిదేళ్ల పరిపాలనలో నిరుపేదలు రైతులు నిరుద్యోగులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంతే కాకుండా టిఆర్ఎస్ రెండు సార్ల ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోలో ఒక్క పథకాన్ని పూర్తి చేయలేదని పేర్కొన్నారు. అంతే కాకుండా ప్రతి సంవత్సరం రాష్ట్రంలో పేదలకు డబుల్ బెడ్ రూములు ఇల్లు నిర్మిస్తే ఇస్తామని బడ్జెట్లో డబ్బులు కేటాయిస్తున్నారు తప్పా, ఆ డబ్బులతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం లేదన్నారు. ఆర్థిక మంత్రి హరీష్‌రావు పేపర్లో లెక్కలు రాయడానికి పరిమితం అయ్యారని ఆ డబ్బులను ఇతర పథకాలకు ఖర్చు చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. 2020-21లో పదివేల కోట్లు 21-22లో 10.80 వేల కోట్లు బడ్జెట్ ప్రకటించి ఇండ్ల నిర్మాణం మాత్రం చేపట్టలేదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఇల్లు నిర్మించాలని డబ్బులు కేటాయిస్తే సుమారు 30 వేల కోట్లు రూపాయలు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి కేటాయించారని అందులో పదివేల కోట్లు కమిషన్ సిఎం కెసిఆర్ నొక్కేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. అందులో 100 కోట్ల రూపాయలు ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ వ్యాపారులతో చేతులు కలిపి వ్యాపారం చేయడం ఢిల్లీ డిప్యూటీ సిఎం జైలు కెళ్లడం త్వరలో వారిని చూడడానికి ఎమ్మెల్సీ కవిత కూడా జైలుకు వెళ్లడం ఖాయమని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని ఎవరూ లేని అవినీతిపరులు ఎమ్మెల్సీ కవితని, ఎన్నికల్లో కవితనాపై పోటీ చేయడానికి భయపడుతుందని నన్ను ఓడించడానికి ఎవరినో పోటీ పెట్టి ఓడిస్తానని అనడం నాపై పోటీ చేస్తే పోడిపోతానని భయపడుతుందన్నారు. బిజెపిలో ప్రధాని నరేంద్రమోడీ అంటే ఎంతో ఇష్టమని దేశంలో అవినీతి రహిత పాలన చేయడమే లక్ష్యమని అందుకోసమే బిజెపిలో చేరానని నా తండ్రి మాట కూడా వినకుండా బిజెపి పార్టీలో సేవ చేయడానికి నిరంతరం శ్రమిస్తాన్నారు. జీవన్‌రెడ్డి నాకు తండ్రితో సమానం అని, జీవన్‌రెడ్డి అంకుల్ అంటే నాకు ఇష్టమే కానీ కాంగ్రెస్ పని అయిపోతుంది అంకుల్ అని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ పేదలకు డబుల్ బెడ్‌రూం అందిస్తానని మాటను



తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నాడని లక్షల కోట్లు అప్పులు చేసి మా రాష్ట్రాల్లో పార్టీని ఏర్పాటు చేసి జిల్లా అధ్యక్షులకు నెలకు రూ.10 లక్షలు కొత్త కొత్త కార్లు ఇస్తున్నాడని ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. పటాన్ చెరువు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మాటలు తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాష్ట్రంలో ప్రతి పథకంలోనూ లక్షల కోట్లు అవినీతి జరిగిందని కమిషన్లతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని రాష్ట్ర ప్రజలు మార్పును కోరుతున్నారని ప్రజలు త్వరలో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

బిజెపి అధికారంలోకి వస్తే వంద రోజుల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ..... బిజెపి జిల్లా అధ్యక్షులు మొరపల్లి సత్యనారాయణరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, బిజెపి నాయకులు డాక్టర్ ఎడమల శైలేంధర్‌రెడ్డి, పొన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ఇళ్ల కొన్ని ప్రాంతాల్లో కూలిపోయే పరిస్థితి ఉందని, వాటిని అర్హులైన పేదలకు పంచకుండా తాత్సరం చేయడం సరికాదన్నారు. ఇదిగో, అదిగో అంటూ పేదల ఓట్లు దండుకొని ఎన్నికల్లో లబ్దిపొందడానికే బిఆర్ఎస్ ఈ స్కీమ్ పెట్టినట్లుందని పేర్కొన్నారు. జగిత్యాల సమీపంలోని నూకపెల్లిలో అర్బన్ కాలనీ పేరుతో నిర్మిస్తున్న 4500 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో కొన్ని పూర్తయ్యాయని వాటిని అర్హులైన వాటికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను కొత్తవారికి ఇవ్వాలని పేర్కొన్నారు. బిజెపి నాయకులు సురభి నవీన్ జయను సునీత వెంకట్ సాంబార్ ప్రభాకర్ కస్తూరి సత్యంలు మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పరిపాలనలో ప్రతి ఒక్కరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిఎం చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేకుండా ఉన్నదని రాష్ట్రంలో ప్రజలు మార్పులు కోరుతున్నారని వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బుద్ది చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరభద్రులు అనిల్‌కుమార్, జిల్లా పట్టణ మండల కార్యవర్గ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి బ్యాక్ వాటర్‌తో నష్టపోతున్న రైతులను ఆదుకోవాలి

*మంథని - ప్రభాతవార్త*

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో అన్నారం బ్యారేజీ మూలంగా ముంపుకు గురవుతున్న వేలాది ఎకరాల పంటపొలాలు నీటిలో మునిగి పోయి ఉంటున్నాయని తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతూ సోమవారం ముంపు గ్రామాల రైతులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను వినతిపత్రం అందించారు. అన్నారం బ్యారేజీ బ్యాక్ వాటర్ ద్వారా ముంపుకు గురవుతున్న భూములపైన వెంటనే సర్వే చేయించి వారికి నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు. ముంపుకు గురవుతున్న భూములుకు ఎకరానికి రూ.15లక్షలు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్నారం బ్యారేజీ మూలంగా మంథని మండలంలోని ఆరెంద, మల్లారం, ఖాన్‌సాయిపేట, అమ్మగారి పల్లె, ఖానాపూర్ గ్రామాలకు చెందిన దాదాపు 650 ఎకరాల వ్యవసాయ భూములు ముంపుకు గురవుతున్నాయని ఇంత వరకు 6 పంటలను కోల్పోయినను ప్రభుత్వం నుండి పరిహారం



రాలేదన్నారు. బ్యారేజీ బ్యాక్ వాటర్ ద్వార ముంపుకు గురవుతున్న భూములకు గతంలో లాగ పరిహారం కాకుండా ప్రస్తుత ధరకు పరిహారంచెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మల్లారం సర్పంచ్ మానెం సత్యనారాయణ, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, కాంగ్రెస్ నాయకులు సెగ్గెం రాజేష్, కడుదుల వెంకన్న, ఊట్ల అనిల్‌రెడ్డి, మానెం రాజేందర్, కొమ్మిడ నరేష్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పనకంటి కిషన్‌రావు సేవలు మరువలేనివి

*మంథని - ప్రభాతవార్త*

మాజీ జిల్లా పరిషత్తు చైర్మన్ పనకంటి కిషన్‌రావు సేవలను మరువలేనివని ఆయన చూపిన కృషి అభినందనీయమని మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుత అన్నారు. సోమవారం దివంగత పనకంటి కిషన్‌రావు జయంతి సందర్భంగా విద్యార్థి యువత కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని క్రియాశీలక రాజకీయాలల్లో బీష్మా చార్యులుగా కిషన్‌రావు నిలిచిపోతారన్నారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, సోషలిస్టు నాయకునిగా ఉంటూ పంచాయితీ సమితికి నాలుగు పర్యాయాలు అధ్యక్షునిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా



పరిషత్తు చైర్మన్‌గా పనిచేశాడన్నారు. ఈ సందర్భంగా ఆయన మంథని ప్రాంతానికి చేసిన పలు సేవాకార్యాక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొండపాక సత్యప్రకాశ్, కిషన్‌రావు తనయుడు పనకంటి చంద్రశేఖర్, మాజీ వార్డు సభ్యుడు టక్కెగారి రాధాకిష్ణ, రామడుగు మారుతిరావు, తాటి బుచ్చయ్యగౌడ్, బాపు, రాజమౌళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## విద్యార్థుల నడుమ కెటిఆర్ జన్మదిన వేడుకలు

*మంథని - ప్రభాతవార్త*



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ఐటి మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మంథని నియోజకవర్గంలోని కాటారం మండలంలోని పాఠశాల విద్యార్థుల నడుమ ఆయన వినూత్నంగా నిర్వహించారు. స్థానిక కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి వారికి స్వీట్లు పంపిణీ చేసి వారి నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిపణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన కెటిఆర్ అనే అక్షరాలు వచ్చేవిధంగా ఆకారంలో కూర్చుని కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది పథంలోకి తీసుకెళ్లే విధంగా కెటిఆర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్రంలో నూతనంగా అనేక పరిశ్రమలు తీసుకవచ్చిన ఘనత కెటిఆర్‌కు దక్కుతుందన్నారు. రాష్ట్ర యువతకు కెటిఆర్ ఆదర్శంగా నిలుస్తున్నాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మంథని ఆర్టీసీ డిఎం గా రాజశేఖరం

*మంథని - ప్రభాతవార్త*

మంథని ఆర్టీసీ డిఎంగా రాజశేఖరం సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన డిఎం శ్రీనివాస్ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు డిపోకు బదిలీ అయ్యారు. కాగా సోమవారం డిపోలో నూతన డిఎంకు స్వాగతం పలుకుతూ బదిలీపై వెలుతున్న డిఎం శ్రీనివాస్‌కు డిపో అధికారులు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ కాయ్ కరాటే స్పోర్ట్స్ కమీషన్ సెక్రటరిగా సమ్మయ్య

*మంథని - ప్రభాతవార్త*

తెలంగాణ కాయ్ కరాటే స్పోర్ట్స్ కమీషన్ సెక్రటరీగా మంథనికి చెందిన కావేటి సమ్మయ్యను నియమించారు. ఆదివారం కరీంనగర్‌లో కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కాయ్ రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలోతనను కరాటే స్పోర్ట్స్ కమీషన్ సెక్రటరీగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సమ్మయ్యను రాష్ట్ర కన్వీనర్ చల్లా హరిశంకర్, చైర్మన్ వసంతకుమార్, సీనియర్ కరాటే మాస్టర్ రాజు, రెఫ్రి కమాషన్ పాపయ్య, గుంటపల్లి సమ్మయ్య సన్మానించారు.

## ఎక్లాస్‌పూర్ గ్రామంలో పారిశుద్య పనుల చేపట్టిన సర్పంచ్

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె చేస్తుండటంతో గ్రామాల్లో పారిశుద్య పనులు ఎక్కడికక్కడే నిలచి పోతున్నాయని ఈ నేపథ్యంలో సర్పంచ్‌లు పారిశుద్య నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామ సర్పంచ్ చెన్నవేన సదానందం సోమవారం గ్రామంలో ప్రత్యేకంగా పారిశుద్య నివారణ పనులను చేపట్టారు. దీనిలో భాగంగా గ్రామంలో పేరుకపోయిన చెత్తచెదారాన్ని సిబ్బంది ద్వార తొలగించి డ్రైనేజీలను శుభ్రం చేయించారు. వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ఆరీఫ్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికలలో కెటిఆర్ భారి మెజార్టీతో విజయం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో కెటిఆర్‌కు సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలు భారి మెజార్టీ ఇచ్చి గెలిపిస్తారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామంలో మంత్రి 13 కోట్లు మంజూరు చేసి ప్రారంభించిన బ్రిడ్జిపైనసే సోమవారం కెటిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో ఎన్ని సార్లు మొరపెట్టుకున్న బ్రిడ్జి నిర్మాణం పట్టించుకున్న పాపానపోలేదని ఆరోపించారు. కెటిఆర్ మంత్రిగా దశాబ్దాల కలను నేరవేర్చి ఇక్కడి ప్రజల మన్ననలు పొందారన్నారు. కామారెడ్డి- సిరిసిల్ల-సిద్దిపేట మూడు జిల్లాల వారధిగా ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగినట్లు వివరించారు. కెటిఆర్ ఈ ప్రాంత ఎమ్మెల్యే, మంత్రి కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. కెటిఆర్ జన్మదినం పురస్కరించుకుని దివ్యాంగులచే బ్రిడ్జిపై కేక్‌ను కట్ చేయించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కత్తుల బాబులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# 2ఎ మోరీ వద్ద కాంగ్రెస్ నాయకుల నిరసన



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని 2ఎ మోరీ వద్ద వాహనాదారుల రాకపోకలకు వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే అక్కడ ఫ్లైఓవర్ నిర్మించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ డిమాండ్ చేశారు. రామగుండం కార్పొరేషన్ 28వ డివిజన్ వినోభా నగర్ 2ఎ మోరీ వద్ద సోమవారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లపల్లి యుగేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. అనంతరం జిఎంకు సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. కార్మిక కాలనీలకు శుద్ధమైన నీటిని అందించాలని, 2ఎ మోరీ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని, కార్మిక కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని, స్థానిక ట్రాక్టర్ యాజమానులు ఓబి మట్టి తరలింపు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని ఈవినతి ద్వారా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోరారు. కార్యక్రమంలోకార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, నంచర్ల సింగల్‌విండో చైర్మన్ మంత్రి వేణు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కోరుకంటి రాజేశ్వర్ రావు, స్థానిక సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, మార్కెట్‌కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, నందగిరి సర్పంచ్ గాజుల రాకేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మెన స్వామి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ షకీల్, యూత్ మండల అధ్యక్షులు సొల్లేటి సంతోష్, కో అప్షన్ సభ్యులు రహీం, నాయకులు గంధ్ర ప్రవీణ్ రావు, సంజీవ రెడ్డి, బోగ లక్ష్మీనారయణ, నాగుల రాజశేఖర్, శంతపు రావు, సత్తయ్య, జెరిపోతుల శ్రీనివాస్, నలువాల లక్ష్మన్, శ్రీనివాస్ రెడ్డి, భూమయ్య, బాబు తదితరులు ఉన్నారు.

# ఇంటింటికి మొక్కలు పంపిణీ

రామగిరి-ప్రభాతవార్త;

మండలంలోని లొంకకేసారం గ్రామంలో సోమవారం సర్పంచ్ ఎండి.మంజూర్ అధ్వర్యంలో గ్రామ్థులకు మొక్కలు పంపిణీ చేశారు.హరితహారం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు గ్రామస్థులకు మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి ఐదు మొక్కలను అందజేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అమల,ఉప సర్పంచ్ ఓదెలు,అంగన్‌వాడీ టీచర్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# యూత్ ఐకాన్ మంత్రి కెటిఆర్

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

యూత్ ఐకాన్ తెలంగాణ రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటిచందర్ అన్నారు. మంత్రి కెటిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా 28వ డివిజన్‌లో పేద కుటుంబానికి చెందిన మహ్మద్ సలీంకు ఇల్లు బహుతిగా ఎమ్మెల్యే అందించారు. అదేవిధంగా గిఫ్ట ఏ స్మైల్‌లో భాగంగా విజయమ్మ ఫౌండేషన్ ద్వారా 40 మంది క్యాన్సర్ పేషంట్లకు 521 రూపాయల చొప్పన ఎమ్మెల్యే పెన్షన్లు అందించారు. జ్యోతి గాంధీ ఫౌండేషన్ ద్వారా సోమవారం స్థానిక గాంధీ పార్కు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాకెట్ మనీ అందజేశారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరంతోపాటు పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. మనోచైతన్య, అమ్మపరివార్, శ్రీధర్మ శాస్త్రలో అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యువత కోసం అహర్నిషలు మంత్రి కెటిఆర్ శ్రమిస్తున్నారని, ఐటి రంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపున్నారని అన్నారు. మంత్రి కెటిఆర్ ఆయురారోగ్యాలతో నిండా నూరేళ్లు చల్లగా జీవించాలని, ఆయన మరిన్ని ఉన్నత పదవులను భవిష్యత్‌లో చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ప్యాక్స్ చైర్మన్ మామిడాల ప్రభాకర్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్,దాతు శ్రీనివాస్, జనగామ కవిత సరోజిని, బాలరాజ్‌కుమార్, కో ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ గల్ఫ్ ఎజెంట్ అరెస్టు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గల్ఫ్ పంపిస్తానని పలువురి దగ్గర డబ్బులు దండుకున్న గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన నకిలీ గల్ఫ్ ఎజెంట్ ఇరిగి నాగరాజును సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్సై మహేష్ తిలిపారు. గల్ఫ్ ఎజెంట్‌గా చలామణి అవుతూ మండల పరిధిలోని లక్ష్మీపూర్ తండాకు చెందిన ముగ్గురు యువకుల వద్ద, బరిగెలగూడెంకు చెందిన మరో ముగ్గురు యువకులకు మలేషియా పంపిస్తానని మాయమాటలు చెప్పి వారి వద్ద నుండి 3 లక్షల 60 వేలు తీసుకుని మలేషియా పంపకుండా మోసం చేసినట్లు వివరించారు. నిలదీసి అడుగడంతో ఫేక్ విసాలు ఇచ్చినట్లు తెలిసి బాధితుల ఫిర్యాదు మేరకు నాగరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. యువకులు నకిలీ ఎజెంట్ల చేతిలో పడి మోసపోవద్దని, ప్రభుత్వ లైసెన్స్ కల్గిన సంస్థలను సంప్రదించాలని ఎస్సై ఈ సందర్భంగా కోరారు.

# బాధిత కుటుంభాలకు డిసీసీ అధ్యక్షులు పరామర్శ

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని దోమలకుంట గ్రామానికి చెందిన చింతల మల్లవ్వ, లక్కె మల్లయ్య ఆనారోగ్య సమస్యలతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం జగిత్యాల డిసీసీ అధ్యక్షులు వద్దూరి లక్ష్మణ్‌కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనీల్, స్థానిక నాయకులు దేశెట్టి లక్ష్మీరాజం, తొట్ల గంగాధర్ తదితరులు ఉన్నారు.

ధర్మపురి వార్త

# ఉదయ సాహితీ పుస్తకావిష్కరణ

మంథని - ప్రభాతవార్త

తెలుగు సాహిత్యాన్ని అందరికి మరింత చేరువుగా తీసుకెళ్లటానికి గాను గోదావరిఖని కళావేదిక ప్రచురణ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయ సాహితి కథా సంకలనం పుస్తకం అవిష్కరించారు. ఈ సంకలనంలో 22 మంది రచయితల కథలు కొలువు దీరి ఉన్నాయి. ఈ పుస్తకావిషకరణ రచయితల జూమ్ సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, సాహితీ వేత్త దాస్యం సేనాధిపతి, సంపాదకులు దాస్యం లక్ష్మయ్య, సహ సంపాదకులు వెగ్గలం ఉషశ్రీ, కవులు సావిత్రి, బాల, కొమురోజు మాధవి, రమ, భారతి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను



# అందించిన ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పలువురు లబ్దిదారులకు పంపిణీ చేశారు వివిధ ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్సపొంది ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వార ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న 42మంది లబ్దిదారులకు ఆయన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు ఆజీంఖాన్, పార్వతీకిరణ్, లైశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో పలువురు లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను నాఫ్‌స్కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు సోమవారం పంపిణీ చేశారు. కెటిఆర్ జన్మదినం పురస్కరించుకుని పలువురి లబ్దిదారులకు చెక్కులను అందచేశారు. చెక్కులతో పాటు కానుకగా చీర కనుములను అందించారు. ముందుగా కెటిఆర్ జన్మదిన కెక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండలానికి చెందిన పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# డబుల్ రోడ్డు వేయాలని...

## రోడ్డుపై నాట్లు వేసి అఖిలపక్ష నాయకుల నిరసన



గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలోని రోడ్డు దుస్థితి నిరసిస్తూ అఖిలపక్ష నాయకులు రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తంచేశారు. గ్రామంలో మూడు కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అడుగుకో గుంతతో రోడ్డు అధ్వాన్నంగా మారిందని డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని పలు మార్లు పాదయాత్రలు,ఆందోళనలు చేపట్టిన ఫలితం కనిపించడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఉదేవ్ ధాకరే, గౌటు గణేష్, పెద్దూరి పర్శరాములుగౌడ్, అనిల్, భాస్కర్, గణేష్, గుర్రం రాజుగౌడ్, బట్టు ప్రవీణ్, అంజనేయులు, రాములతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ యువత, పేద ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**- మంత్రి హరీష్ రావు కు వినతి పత్రం సమర్పించిన యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సజ్జద్**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలని జమ్మికుంట ప్రభుత్వ దవాఖానాలో పోస్టుమార్టం రూమ్ ఫ్రీజర్ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే అమలు చేయాలని యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సజ్జద్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో నిర్మాణమై ఉన్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేద ప్రజలకు అందించాలని కోరారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా త్వరగా అమలు చేయాలని అన్నారు. హుజురాబాద్, జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బందికి పూర్తిగా పాడైపోయిన క్వార్టర్స్ ను తొలగించి, నూతన క్వాటర్స్ ను త్వరగా నిర్మించాలని పేర్కొన్నారు. నూతన రేషన్ కార్డులు రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు ఆ ప్రక్రియను ప్రారంభించలేదని, త్వరితగతిన నూతన రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. నూతన ఇల్లందకుంట మండలంలో నూతన భవనం పూర్తి అయిన కస్తూర్బా గాంధీ పాఠశాల త్వరగా ప్రారంభించాలని, హుజురాబాద్ నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వ సహకారం అందక అనేక అవస్థలు పడుతున్న వారిని తక్షణమే ఆదుకోవాలన్నారు. బిసి బంధులో పారదర్శకత చూపిస్తూ ప్రతి ఒక్కరికి పేద బిసికి అందించాలన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని భూమిలేని రిపోర్టర్లకు భూమిని పంచాలని కోరారు. జమ్మికుంట బస్టాండ్ అభివృద్ధి పరచాలని, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థిని, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని మంత్రిని కోరారు.

# విగ్రహావిష్కరణ సభలో.. నక్సలైట్లె మెచ్చుకున్న నేత.. సింగాపూర్ రాజేశ్వర్‌రావు

**- మానవతవాదానికి.. ఆయన నిలువెత్తు దర్పణం..**
**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో, అలుపెరగని రూపకర్త, మానవత్వానికి మరో నిలువెత్తు దర్పణం.. నాటి ఉమ్మడి రాష్ట్రంలోనే.. నక్సలైట్లతో సైతం మెప్పుపొంది, గల్లీ నుంచి ఢిల్లీదాక, రాజకీయ ఉద్దండుగా పేరుపొందిన విద్యావేత్త సింగాపూర్ (వొడితల) రాజేశ్వర్‌రావు అని, అంతటి మహనీయుని విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని నా అదృష్టంగా భావిస్తున్నానని, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. అంతకుముందే రాష్ట్ర నలుమూలల నుండి ఆశేశంగా తరలివచ్చిన అతిరథ మహారథుల మధ్యన సోమవారం హుజురాబాద్ నడిబొడ్డున రాజేశ్వర్‌రావు విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి గంగుల కమాలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, ట్రాన్ స్కో సిఎండి ప్రభాకర్‌రావు, రాజేశ్వర్‌రావు సొదరుడు కెప్టెన్ లక్ష్మికాంతరావు హజరైయ్యారు. వేలాదిగా తరలివచ్చిన విగ్రహ ఆవిష్కరణ సభలో ఆర్థిక మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాజేశ్వర్‌రావు గ్రామ సర్పంచ్‌గా, తాలుక ప్రెసిడెంట్‌గా, ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యునిగా, ఎన్నో అత్యున్నత పదువులు అలంకరించి, అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందిన మనవతవాది అని, ఆయన ఇంటిపేరును పక్కన పెట్టిన ప్రజలు, ఆయన గ్రామపేరు సింగాపూర్‌ను రాజేశ్వర్‌రావుకు ఇంటిపేరుగా మార్చి దేశంలోనే సింగపూర్ రాజేశ్వర్‌రావుగా పిలువబడిన మహోన్నత వ్యక్తి అని హరీష్‌రావు కొనియాడారు. 2001 తెలంగాణ ఉద్యమ సమరంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వెంట నగర శివారులోని మీయాపూర్ గెస్ట్‌హౌస్ కేసిఆర్ వెంట వందల సార్లు రాజేశ్వర్‌రావు వద్దకు వెళ్లి తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల ముందుకు ఎలా తీసుకెళ్లాలి.. ఎలాంటి శాంతియుత మార్గాలను ఎన్నుకోవాలి, తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెతున్న లేపడానికి రాజేశ్వర్‌రావు సూచించిన దిశ, దశ మార్గాలు తెలంగాణ ఏర్పాటుకు దోహదం చేసాయని, ఢిల్లీ స్థాయిలో పరిచయాలు, పరపతిని ఉపయోగించి, రాష్ట్రంలోని ఇక్కడి కాంగ్రెస్ శ్రేణులను, తెలంగాణ ఉద్యమం వైపు తీసుకరావడానికి సింగపూర్ రాజేశ్వర్‌రావు చేసిన కృషి అనిర్వచమైందని మంత్రి హరీష్‌రావు బావోద్వేగంతో కొనియాడారు. రాజేశ్వర్‌రావు విద్యసంస్థలను నెలకొల్పి పేద, మధ్యతరగతి విధ్యార్థులకు ఆయన చేసిన సేవలు మరవలెనివన్నారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో నక్సలైట్లు అంటేనే రాజకీయ నాయకులు గజగజ భయపడేవారని, అలాంటి తరుణంలో ఆపదలో ఉన్న నక్సలైట్ ఉద్యమంలోని సభ్యులకు, వైద్య పరంగా, చట్టపరంగా, న్యాయ వ్యవస్థ పరంగా ఆశించిన వారికి అందినంత సహాయం అందించి, నక్సలైట్ల మెప్పును సైతం పొందిన ఏకైక రాజకీయ ఉద్దండుడని హరీష్ రావు గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమాలాకర్ మాట్లాడుతూ ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నేను మంత్రిగా వచ్చానన్నదాని కంటే ఆయన రాంటెక్ కళాశాలలోని బిటెక్ విధ్యార్థిగా వచ్చానని చెప్పుకోవడం నాకు గర్వకారణం అన్నారు. సింగపూర్ రాజేశ్వర్‌రావు రాజకీయాలకే ఒక అభ్యుదయవాది అని, సహాయం కోరి వచ్చిన ఏ స్థాయి వ్యకి అయిన, ఏ కులమైన, ఏ మతమైన, చేతనైన సహాయం చేయడమే రాజేశ్వర్‌రావుకు ఉన్న గొప్ప వరం అని మంత్రి గంగుల కొనియాడారు. హుజురాబాద్ ప్రాంతంలో ఒక సువిశాలమైన ఏదైన ప్రధాన కూడళ్లలో ఒక పారు క్ మాధిరిగా, మరో పెద్ద వి గ్రహాన్ని ఆవిష్కరించాలని రాజేశ్వర్ రావు కుటుంబీకులకు మంత్రి గంగుల కమాలాకర్ విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తెరవెనుక ఉన్న గొప్ప దిగ్గజాలలో సింగపూర్ రాజేశ్వర్‌రావు మొదటి దిగ్గజం అని, తెలంగాణ ఏర్పడాలన్న ఆయన ఆశయం నెరవేరిన తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా అభివృద్ధిలో తీర్చిదిద్దాలన్న, రాజేశ్వర్‌రావు కలలు కన్న తెలంగాణ నేడు సహకారం అవుతున్నదని వినోద్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, ఎస్సి కార్పోరేషన్ బండ శ్రీనివాస్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణరావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్, శాసన సభ్యులు రసమయి బాలకిషన్, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ గణపతి, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మున్సిపల్ చైర్మన్లు తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, గందె రాధిక, ఎంపిపి ఇరుముల్ల రాణి, విగ్రహావిష్కరణ రూపకర్త వొడితల ప్రణవ్, వందలాది మంది సర్పంచులు, ఎంపిటిసిలు, సింగిల్ విండో అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో పాటు రెండువేల మంది ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు, ఫిర్యాదులకు సంబంధిత అధికారులు స్పందించి సత్వర పరిష్కారించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అదేశించారు. సోమవారం సమీకృత కార్యాలయ సముదాయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 34 ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ స్వీకరించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలని పెండింగ్ ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించి దరఖాస్తులకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో అనందర్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో ..
# ముఖ్యమంత్రి సలహాదారు సోమేశ్ కుమార్





**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాన సలహాదారులు సోమేశ్‌కుమార్ దంపతులు దర్శించుకున్నారు. అంతకుముందు శ్రీరాజరాజేశ్వరస్వామివారి అతిథిగృహం చేరుకున్న సోమేశ్ కుమార్‌కు జిల్లా కలెక్టర్‌కు అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే రమేష్‌బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఆలయ ఈవో కృష్ణప్రసాద్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అద్దాల మండపంలో ప్రధాన అర్చకులు సోమేశ్ కుమార్‌ను వేద ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదం అందజేశారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి అందరు తెలుసుకోవాలి.. జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రేపు రాబోయే ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు ఓటింగ్ యంత్రాల గురించి ప్రతి ఒక్కరు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం రాజపల్లి గ్రామంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎం మొబైల్ వాహనాన్ని హుజురాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈవిఎం డిమాన్స్టేషన్ కేం ద్రాలను కలెక్టర్ కర్ణన్ పరిశీలించి, ఓటు గురించి తెలుసుకోవడానికి వచ్చిన వారితో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారానే ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, ఈ యంత్రాలు కేవలం కాలిక్యూలేటర్‌తో సమానమైనవని, వీటిని వైఫై, బ్లూటూత్ ద్వారా ఆపరేటర్ చేయడానికి ఎటువంటి అవకాశం లేదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలకు కం ట్రోల్ యూనిట్, బాలెట్ యూనిట్, వివిప్యాట్‌ల గురించి ప్రత్యేక్షంగా తెలియజేయడానికి ప్రతి నియోజకవర్గానికి రెండు మొబైల్ వాహనాలతో పాటు నియోజకవర్గ కేంద్రాలు ఈవిఎం డిమాన్స్టేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు వీటిని సందర్శించి ఓటింగ్, ఓటింగ్ పరికరాలను గురించి తెలుసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డివో హరిసింగ్, హుజురాబాద్ తహసిల్దార్ కోమల్‌రెడ్డిలతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.